

# పేద విద్యార్థుల చదువుకు అండగా నిలిచిన యువ టీం కన్వీనర్ సూదగాని రాజు

**భువనగిరి ఆగస్ట్ 18(ప్రజాజ్యోతి)**

ఆర్థిక ఇబ్బందుల,వల్ల చదువు ఆగిపోయే పరిస్థితిలో ఉన్న ముగ్గురు పేద విద్యార్థులకు యువ టీం కన్వీనర్ సూదగాని,రాజు అండగా నిలిచారు.పట్టణం లోని స్థానిక మదర్ థెరిసా పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న ఉగ్గ సిద్ధార్థ్ చరణ్,

వివరాలు 2లో


జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం



## నల్గొండ

సూర్యపేట - యాదాద్రి భువనగిరి

బుధవారం 19 ఆగస్టు 2026 పేజీలు:15




# నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ ను అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తా..

- తెలంగాణలోనే నెంబర్ వన్ కార్పొరేషన్ గా తీర్చిదిద్దుతా..
- రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి- రూ.23.85 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన..
- మౌలిక వసతులతో పట్టణం మరింత అభివృద్ధి చెందుతుంది: జిల్లా కలెక్టర్
- అన్ని డివిజన్లను సమానంగా అభివృద్ధి చేస్తున్నాం.. మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి..

**నల్లగొండ ఆగస్టు 18,(ప్రజా జ్యోతి):**

నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి తెలంగాణలోనే నంబర్ వన్ కార్పొరేషన్‌గా తీర్చిదిద్దుతానని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని వివిధ డివిజన్లలో రూ. 23.85 కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, భూమిపూజలు చేశారు. 3వ డివిజన్‌లో ఎస్టీ కాలనీ నుంచి శేషమ్మగూడెం మీదుగా అద్దంకి రహదారి వరకు రూ. 9.40 కోట్లతో నిర్మించనున్న హై లెవల్ బ్రిడ్జి, రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం పానగల్ సమీపంలోని బీఎస్ఎన్ఎల్ కార్యాలయం నుంచి డీఈఓ కార్యాలయం వరకు సుమారు 3 కిలోమీటర్ల మేర రూ. 14.45 కోట్లతో చేపట్టనున్న వన్‌టైమ్ ఇంప్రూవ్‌మెంట్ రోడ్డు పనులకు భూమిపూజ చేశారు.

మిగతా 2 లో



# సర్వాయి పాపన్న ఆశయాలే స్ఫూర్తి..

- శాంతియుత సమాజ నిర్మాణమే లక్ష్యం
- సామాజిక వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయుడు సర్దార్ సర్వాయి పాపన్న
- శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజలందరూ భాగస్వాములు కావాలి: జిల్లా ఎస్పీ నరసింహ

**తుంగతుర్తి, ఆగస్టు 18,(ప్రజా జ్యోతి):**

సామాజిక వర్గాల అభ్యున్నతికి, అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన మహనీయుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని జిల్లా ఎస్పీ నరసింహ అన్నారు. సర్వాయి పాపన్న 376 వ జయంతి సందర్భంగా తుంగతుర్తి మండల కేంద్రంలో గౌడ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో జిల్లా ఎస్పీ నరసింహ పాల్గొని డీఎస్పీ ప్రసన్నకుమార్,గౌడ సంఘం నాయకులతో కలిసి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

మిగతా 2 లో

# ప్రజలకు నాణ్యమైన పోలీస్ సేవలు అందించాలి

- భూ కబ్జాదారులు, రౌడీషీటర్ల పై నిరంతర నిఘా
- మహిళలు, విద్యార్థిను ల భద్రతకు అత్యధిక ప్రాధాన్యత
- వేధింపులకు పాల్పడితే కఠిన చర్యలు
- ఫిర్యాదులపై తక్షణ స్పందన.. బాధితుల ఇళ్లకు వెళ్లి కేసులు నమోదు, స్టేషన్ల చుట్టూ తిరిగే అవసరం లేదు.
- రికార్డుల నిర్వహణ, కేసుల దర్యాప్తు పోలీసింగ్ విధానాలపై ప్రత్యేక దృష్టి సారించాలి
- తుంగతుర్తి సర్కిల్ పోలీస్ స్టేషన్ ను వార్షిక తనిఖీ చేసిన
- జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్



2 లో

# పాపన్న గౌడ్ సేవలు చిరస్మరణీయం

**భూదాన్ పోచంపల్లి, ఆగస్టు 18 (ప్రజాజ్యోతి)**

పట్టణ కేంద్రంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో ఆయన చేసిన సేవలను నాయకులు కొనియాడారు. బడుగు, బలహీన వర్గాల కోసం పాపన్న గౌడ్ చేసిన పోరాటం, సామాజిక సమానత్వం కోసం ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను నేటి తరానికి ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు గునిగంటి మల్లేష్ గౌడ్, మాజీ అధ్యక్షులు కొయ్యడ యాదయ్య గౌడ్, చెరుకు బిక్షపతి గౌడ్, చెరుకు అంజయ్య గౌడ్, బండి యాదగిరి గౌడ్, తండ వెంకటేష్, మక్తల పోశయ్య, సార బాలయ్య, తంతరపెల్లి వెంకటేష్, ముప్పిడి శ్రీనివాస్, చెరుకు మల్లయ్య, కట్కూరి పాండు, వేముల సుమన్ గౌడ్, కండె విజయ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# సర్వాయి పాపన్న ఆశయాలే స్ఫూర్తి..

మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... సర్వాయి పాపన్న చూపిన ధైర్యం, సమానత్వం, సామాజిక న్యాయం, ప్రజల సంక్షేమం వంటి ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమన్నారు. ఆయన ఆలోచనా విధానాన్ని ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్కరూ శాంతియుతంగా, సోదరభావంతో మెలగాలని సూచించారు.సమాజంలో శాంతి భద్రతలు నెలకొల్పడంలో పోలీసులతో పాటు ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని ఎస్పీ పేర్కొన్నారు. శాంతి భద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పోలీసు శాఖకు సహకరించాలని పిలుపునిచ్చారు. ప్రజలు పరస్పర సహకారం, ఐక్యతతో ముందుకు సాగినప్పుడే సమాజంలో ప్రశాంత వాతావరణం ఏర్పడుతుందని తెలిపారు.సర్వాయి పాపన్న ఆశయాలను స్మరించుకుంటూ సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని ఎస్పీ కోరారు. కార్యక్రమంలో తుంగతుర్తి మద్దిరాల నూతనకల్ ఎస్సైలు క్రాంతి కుమార్, వీరన్న, నాగరాజు గౌడ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు తునికి సాయిలు గౌడ్, గౌడ సంఘం నాయకులు గుండగాని రాములు గౌడ్, పులుసు వెంకన్న గౌడ్, వెంకట్ నారాయణ గౌడ్,శ్రీనివాస్, గుండగాని అంజయ్య, తొట్ల సుధాకర్, వెంకట్ నారాయణ, శ్రీను మల్లయ్య పాల్గొని సర్వాయి పాపన్నకు నివాళులర్పించారు.



# ప్రిన్సిపాల్ హత్య కేసు.. రంగంలోకి రాష్ట్ర మహిళా కమిషన్

**మల్లేపల్లి,ఆగస్టు18(ప్రజా జ్యోతి)**



నల్గొండ జిల్లా కొండమల్లేపల్లి మండల పరిధిలోని జేబీ కాలనీలోని నాగార్జున పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్,డైరెక్టర్ కుల్లు రూపారెడ్డి దారుణ హత్యకు గురైన ఘటనపై తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ తీవ్రంగా స్పందించింది.మీడియాలో వెలువడిన కథనాలు ఆధారంగా చేసుకుని ఈ కేసును కమిషన్ సుమోటాగా స్వీకరించింది. ఈఘటన జరిగి వారం రోజులు గడుస్తున్నప్పటికీ,నిందితులను ఇంకా గుర్తించకపోవడం పట్ల మహిళా కమిషన్ చైర్పర్సన్ శ్రీమతి గద్వాల్ విజయలక్ష్మి ఆందోళన తీవ్ర అసహనం వ్యక్తం చేశారు.కేసు దర్యాప్తు పురోగతికి సంబంధించిన పూర్తి వివరాలను వెంటనే అందజేయాలని నల్గొండ జిల్లా ఎస్పీని ఆదేశించారు. నిందితులను వీలైనంత త్వరగా అరెస్టు చేయాలని, అలాగే ఈ దారుణానికి సంబంధించిన సమగ్ర నివేదికను సమర్పించాలని పోలీసు శాఖకు స్పష్టం చేశారు.మహిళలపై జరుగుతున్న ఇలాంటి తీవ్ర హింసాత్మక ఘటనల పట్ల పోలీసులు అత్యంత ప్రాధాన్యతతో స్పందించి దర్యాప్తును వేగవంతం చేయాలని కమిషన్ సూచించింది.బాధితురాలి కుటుంబానికి త్వరితగతిన న్యాయం జరిగేలా పక్కా ఆధారాలతో చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కేసు విచారణ ప్రక్రియను మహిళా కమిషన్ నిరంతరం పర్యవేక్షిస్తుందని,దోషులకు చట్టపరంగా కఠిన శిక్ష పడే వరకు పోలీసు వ్యవస్థ సమర్థవంతంగా పనిచేయాలని చైర్పర్సన్ గద్వాల్ విజయలక్ష్మి స్పష్టం చేశారు.

# ప్రజలకు నాణ్యమైన పోలీస్ సేవలు అందించాలి

మొదటిపేజీ తరువాయి **తుంగతుర్తి, ఆగస్టు 18,(ప్రజా జ్యోతి):**

నేరాల నియంత్రణలో అప్రమత్తతో పాటు ప్రజలకు నాణ్యమైన పోలీస్ సేవలు అందించాలని జిల్లా ఎస్పీ నర్సింహ సూచించారు. వార్షిక తనిఖీ లలో భాగంగా తుంగతుర్తి పోలీస్ సర్కిల్ స్టేషన్ ను జిల్లా ఎస్పీ నర్సింహ మంగళవారం క్షుణ్ణంగా తనిఖీ నిర్వహించారు. పోలీస్ స్టేషన్ లోని అన్ని విభాగాలను పరిశీలించి స్టేషన్ పరిసరాల పరిశుభ్రత, దర్యాప్తు పురోగతి, రికార్డుల నిర్వహణ, కేసుల నమోదు విధానం, సిబ్బంది పనితీరును సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.... పోలీస్ స్టేషన్ కు ప్రజలకు న్యాయం అందించే తొలి కేంద్రంగా ఉండాలని, ప్రతి ఫిర్యాదును అత్యంత బాధ్యతాయుతంగా స్వీకరించి చట్టబద్ధంగా, పారదర్శకంగా పరిష్కరించే దిశగా అధికారులు పనిచేయాలని సూచించారు.పిర్యాదులు, కేసులు పెండింగ్ ఉంచకుండా త్వరితగతిన పూర్తి చేయాలనీ అన్నారు.బాధితులకు రక్షణ, భద్రత కల్పించడం ప్రాథమిక విధి, బాధ్యత అన్నారు. ముఖ్యంగా మహిళల, విద్యార్థి నుల భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. పోలీస్ సేవలను ప్రజలకు మరింత సులభతరం చేసేందుకు సరికొత్త విధానాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రజల నుండి ఏదైనా ఫిర్యాదు అందిన వెంటనే పోలీసులు నేరుగా బాధితుల ఇళ్లకు వెళ్లి ఫిర్యాదులను స్వీకరిస్తున్నామన్నారు. అక్కడికక్కడే కేసులు నమోదు చేసి తక్షణ సహాయం అందిస్తుండడంతో బాధితులు పోలీస్ స్టేషన్ల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా, వారి ఇంటి వద్దకే పోలీసు సేవలను చేర వేస్తున్నట్లు తెలిపారు.ప్రజలకు ఇబ్బందులు కలిగించే రౌడీషీటర్లు, భూకబ్జాదారులు, గంజాయి స్మగ్లర్లు చట్టవ్యతిరేక పనులకు పాల్పడే వారిపై పూర్తిస్థాయి నిఘా పెట్టినట్లు తెలిపారు. సర్కిల్ పరిధిలోని కొన్ని సమస్యాత్మక గ్రామాలను గుర్తించినట్లు తెలిపారు. ప్రశాంత వాతావరణం కలిగిన గ్రామాల్లో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అదేవిధంగా స్టేషన్ హౌస్ ఆఫీసర్ స్టేషన్ పరిధిలో జరిగే ప్రతి అంశంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సిబ్బందితో సమన్వయం పెంచుకుంటూ సమర్థవంతమైన పర్యవేక్షణ చేపట్టాలని అన్నారు. ప్రజల సమస్యల పరిష్కారంలో బాధ్యతాయుతమైన నాయకత్వాన్ని ప్రదర్శించాలని ఎస్పీ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి ప్రసన్నకుమార్, సర్కిల్ ఇన్స్పెక్టర్ ఉపేందర్ రావు, తుంగతుర్తి మద్దిరాల నూతనకల్ ఎస్సైలు క్రాంతి కుమార్, వీరన్న, నాగరాజు, ఆర్ఎస్సై అఖిల్ మరియు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ ను అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తా..

మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. నల్లగొండ పట్టణంలో రహదారులు, డ్రైన్లు, సెంట్రల్ లైటింగ్, తాగునీరు, విద్యుత్, పార్కులు వంటి అన్ని మౌలిక వసతులను కల్పించి సమస్యలు లేని పట్టణంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. పట్టణానికి 24 గంటల తాగునీరు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, శివారు ప్రాంతాల అభివృద్ధికి కూడా ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నామని చెప్పారు.పట్టణ అభివృద్ధికి జరుగుతున్న పనులు అభినందనీయమని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు. రహదారులు, ఇతర మౌలిక వసతులు మెరుగుపడటంతో నల్లగొండ మరింత అభివృద్ధి చెందేందుకు అవకాశం ఏర్పడుతుందని తెలిపారు.మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. పార్టీలకు, రాజకీయాలకు అతీతంగా అన్ని డివిజన్లను సమానంగా అభివృద్ధి చేస్తున్నారని అన్నారు. రహదారులు, డివైడర్లు, సెంట్రల్ లైటింగ్, హైమాస్ లైటింగ్, సుందరీకరణ పనులతో నల్లగొండ పట్టణానికి మరింత శోభ చేకూరుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఆమీర్ అలీ, మున్సిపల్ కమిషనర్ వంశీ, ఆర్అండ్‌బీ ఎస్ఈ పున్నమోహన్, ఈఈ శ్రీధర్‌రెడ్డి, డీఈ గణేష్, ఆర్డీఓ అశోక్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, తహసీల్దార్ పరశు రాం, మాజీ జెడ్పీటీసీ గుమ్ముల మోహన్‌రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్, కార్పొరేటర్ బొడ్డుపల్లి లక్ష్మీ శ్రీనివాస్, కార్పొరేటర్లు యమ కవిత, కేసాని వేణుగోపాల్‌రెడ్డి, మల్లీశ్వరి, స్వాతి, డీటీడీఓ, ఏసీఎస్ డైరెక్టర్ ఆలకుంట్ల నాగరత్నం రాజు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎడ్ల శ్రీనివాస్‌యాదవ్, 3వ వార్డు ఇన్‌చార్జి, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గాలి నాగరాజు, జాతీయ రహదారి అధికారులు తదితరులు పాల్గొన్నారు.గత 17 ఏళ్లుగా యువ టీం ద్వారా నిరంతరం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ,వందలాది మంది నిరుపేద విద్యార్థులకు స్కూల్ బ్యాగులు,నోట్ బుక్స్, స్టడీ మెటీరియల్ అందిస్తూ సూదగాని రాజు ఆదర్శంగా నిలుస్తున్నారు.ఈ కార్యక్ర మంలో యువ టీం కో- కన్వీనర్లు చల్ల కిషోర్ బెల్లంకొండ సురేష్,సభ్యుడు కుసుమ సాయితేజ తదితరులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థుల చదువుకు అండగా నిలిచిన యువ టీం కన్వీనర్ సూదగాని రాజు

మొదటిపేజీ తరువాయి

యూకేజీ చదువుతున్న సామల ఆరాధ్య లతో పాటు, శ్రీ చైతన్య పాఠశాలలో 3వ తరగతి చదువుతున్న తునికి నంద కిషోర్ ల వార్షిక ఫీజు రే0,000ల చెక్కును,మదర్ థెరిసా స్కూల్,శ్రీ చైతన్య స్కూల్ హెడ్ మాస్టర్లు సురేష్ మరియు షౌ రెడ్డి గార్లకు అందజేశారు.గత 17 ఏళ్లుగా యువ టీం ద్వారా నిరంతరం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ,వందలాది మంది నిరుపేద విద్యార్థులకు స్కూల్ బ్యాగులు,నోట్ బుక్స్, స్టడీ మెటీరియల్ అందిస్తూ సూదగాని రాజు ఆదర్శంగా నిలుస్తున్నారు.ఈ కార్యక్ర మంలో యువ టీం కో- కన్వీనర్లు చల్ల కిషోర్ బెల్లంకొండ సురేష్,సభ్యుడు కుసుమ సాయితేజ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్‌నినో నేపథ్యంలో...!

## - వర్షాధార పంటలపై రైతులకు అవగాహన కార్యక్రమం

**మిర్యాలగూడ,ఆగస్టు 17,(ప్రజాజ్యోతి :**



ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యం వర్షపాతం తక్కువగా నమోదవుతున్న ప్రస్తుత సీజన్లో , రైతులకు ప్రత్యామ్నాయ పంటలు మరియు వర్షాధార పంటల సాగుపై మిర్యాలగూడ పట్టణం లోని రైతు వేదికలో సోమవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారిణి మేకల ఋషేంద్రమణి, ఎ ఇ ఓ మాలవత్ రమేష్ లు రైతులకు పలు సూచనలు చేశారు. తక్కువ నీటి లభ్యత ఉన్న పరిస్థితుల్లో వరి పంటకుప్రత్యామ్నాయంగా తక్కువ నీటితో సాగు చేయగల వర్షాధార పంటలను ప్రోత్సహించాలని అన్నారు. వర్షాధార పరిస్థితులకు అనుకూలంగా కంది, పెసర, మినుము,జొన్న, సజ్జ,రాగులు, నువ్వులు, ఆముదం వంటి తక్కువ నీటితో సాగు అయ్యే పంటలను ఎంచుకోవాలని రైతులకు సూచించారు. పంట మార్పిడి వలన నేల సారవంతంగా మారుతుందని అన్నారు. వాణిజ్య పంట సాగుతో రైతులకు ఆర్థికంగా చేయూత అందుతుందన్నారు.ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ముదిరెడ్డి నర్సిరెడ్డి, మిర్యాలగూడ పట్టణ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు నూకల వేణుగోపాల్ రెడ్డి, చిరుమర్రి కృష్ణయ్య, సైదులు, రైతులు మోహన్ రెడ్డి,రాఘవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సర్దార్ పాపన్న గౌడ్ సేవలు చిరస్మరణీయం

**నకిరేకల్, ఆగస్టు 18: ప్రజా జ్యోతి**

సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా నకిరేకల్ పట్టణంలోని మెయిన్ సెంటర్‌లో ఆయన చిత్రపటానికి ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సర్దార్ పాపన్న గౌడ్ ధైర్యసాహసాలను, సామాజిక సమానత్వం కోసం ఆయన చేసిన పోరాటాన్ని స్మరించుకున్నారు. బడుగు, బలహీన వర్గాల ఆత్మగౌరవం కోసం పోరాడిన మహనీయుడిగా పాపన్న గౌడ్ సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఆయన ఆశయాలను నేటి తరానికి తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# నార్కెట్‌పల్లిలో ఘనంగా రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయ ప్రథమ వార్షికోత్సవ వేడుకలు

**నార్కట్ పల్లి; ఆగస్టు 18;( ప్రజాజ్యోతి)**

నార్కెట్‌పల్లి: పట్టణంలో ఆశోక్ స్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయ ప్రథమ వార్షికోత్సవ వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం ముఖ్య అతిథిగా హాజ రయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీరేశం అమ్మవారిని దర్శించు కుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలందరూ సుఖ సంతో షాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు, భక్తులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు.



# సర్దార్ పాపన్న గౌడ్ సేవలు చిరస్మరణీయం

**నకిరేకల్, ఆగస్టు 18: ప్రజా జ్యోతి**

సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా నకిరేకల్ పట్టణంలోని మెయిన్ సెంటర్‌లో ఆయన చిత్రపటానికి ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సర్దార్ పాపన్న గౌడ్ ధైర్యసాహసాలను, సామాజిక సమానత్వం కోసం ఆయన చేసిన పోరాటాన్ని స్మరించుకున్నారు. బడుగు, బలహీన వర్గాల ఆత్మగౌరవం కోసం పోరాడిన మహనీయుడిగా పాపన్న గౌడ్ సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఆయన ఆశయాలను నేటి తరానికి తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# పీఏ పల్లి మోడల్ స్కూల్ హాస్టల్‌ను తక్షణమే ప్రారంభించాలి బిఆర్ఎస్వీ డిమాండ్

**దేవరకొండ,పి ఏ పల్లి, ఆగస్టు 18, ( ప్రజా జ్యోతి) :**



పీఏ పల్లి మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ హాస్టల్‌ను విద్యాశాఖ అధికారులు తక్షణమే ప్రారంభిం చాలని బిఆర్ఎస్వీ దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ డిమాండ్ చేశారు. విద్యా సంవత్సరం ప్రారంభమై మూడు నెలలు గడుస్తున్నప్పటికీ, అధికారుల నిర్లక్ష్యం కారణంగా నేటికీ హాస్టల్ తెరుచుకోకపోవడం తీవ్ర విచారకర మన్నారు.మంగళవారం పీఏ పల్లిలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. హాస్టల్ సౌకర్యం అందుబాటులో లేకపోవడంతో సుదూర ప్రాంతాల నుండి వచ్చే మోడల్ స్కూల్ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారుల బాధ్యతారాహిత్యం విద్యార్థుల భవిష్యత్తుకు శాపంగా మారిందని మండిపడ్డారు.సంబంధిత విద్యా శాఖ అధికారులు ఇకనైనా తమ నిర్లక్ష్యాన్ని వీడి, రాబోయే రెండు రోజుల్లోగా పీఏ పల్లి మోడల్ స్కూల్ హాస్టల్‌ను ప్రారంభించేందుకు తగిన చర్యలు చేపట్టాలని ఆయన హెచ్చరించారు. ఒకవేళ నిర్ణీత గడువులోగా హాస్టల్ తెరవని పక్షంలో, విద్యార్థులు మరియు తల్లిదండ్రులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు మరియు ధర్నాలు చేపడతామని బొడ్డుపల్లి కృష్ణ విద్యాశాఖను హెచ్చరించారు.



# సాంస్కృతిక కార్యక్రమాలలో బంగారు పతకం సాధించిన స్వేచ్ఛ

## - అభినందించిన అధ్యాపకులు

**మిర్యాలగూడ, ఆగస్టు 18,(ప్రజాజ్యోతి):**

మిర్యాలగూడ పట్టణంలోని బకల్వాడ జిల్లా పరిషత్ హై స్కూల్ కు చెందిన విద్యార్థిని డి స్వేచ్ఛ సాంస్కృతిక కార్యక్రమాలలో తన ప్రతిభను చాటి బంగారు పథకాన్ని సాధించింది. 80వ, స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా మిర్యాలగూడలో జ్యోతిబాపూలే భవన్ లో నిర్వహించిన, పాటతో ఒక పూట కార్యక్రమంలో భాగంగా సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొని నగదు బహుమతి, ప్రశంస పత్రం అందుకోవడం జరిగింది. అదేవిధంగాహైదరాబాదులో తెలంగాణ కళా జాగృతి ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో జరిగిన సంస్కృతిక కళా ప్రదర్శన కార్యక్రమంలో పాల్గొని రాష్ట్రస్థాయిలో ప్రతిభను కనబరిచి గోల్డ్ మెడల్, ప్రశంసా పత్రం ను అందుకోవడం జరిగింది. మంగళవారం పాఠశాలలో ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు మాధవి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో స్వేచ్ఛను అభినందిస్తూ ప్రశంసలు కురిపించారు. ఈ సందర్భంగా అధ్యాపకులు మాట్లాడుతూ చదువుతోపాటు తమకిష్టమైన సాంస్కృతిక అంశాలను, ఇష్టమైన ఆటలను ఎంచుకొని విద్యార్థులు ముందుకు వెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల టీచర్స్ కర్నాటి శీను, తలకోన శ్రీనివాస్ రెడ్డి, అజ్మత్ ఖాన్,వెంకయ్య, బచ్చలకూరి సైదులు, వంగ సైదులు, పద్మావతి, పద్మజ,శ్రీదేవి గిరిజ,భాను,అనిత, సునీత,రహీం,సైదా నాయక్,చిన్నయ్య, శివ, మక్క,నాగరాజు, యాదగిరి రెడ్డి లు పాల్గొన్నారు.

# కొత్త రేషన్ కార్డుల పై మోడీ ఫోటో లేదంటూ

# బిజెపి నిరసన



**మిర్యాలగూడ, ఆగస్టు 18,( ప్రజాజ్యోతి ):**

రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న నూతన రేషన్ కార్డుల పై ప్రధానమంత్రి మోడీ ఫోటో లేకపోవడాన్ని నిరసిస్తూ మంగళవారం భారతీయ జనతా పార్టీ మిర్యాలగూడ 1టౌన్ అధ్యక్షుడు బంటుగిరి ఆధ్వర్యంలో పట్టణంలోని స్థానిక ఆర్డీఓ ముందు బిజెపి నాయకులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా మంజూరు చేస్తున్న స్మార్ట్ రేషన్ కార్డులపై దేశ ప్రధాని నరేంద్ర మోదీఫోటో లేకపోవడం తీవ్ర విచారకరమన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆహార భద్రత కింద తెలంగాణ రాష్టంలో కోటి మందికి గరీబ్ కళ్యాణ్ యోజన పథకం ద్వారా ఉచితం గా 5 కేజీల బియ్యాన్ని కేంద్రం ఇస్తుంటే ఈ రాష్ట్ర ప్రభుత్వం కేవలం 1 కేజీ ఇచ్చి ప్రచార ఆర్బటం చేస్తూ తామే ఇస్తున్నాం అన్నట్లు ప్రజలను ప్రలోబాలకు గురి చేస్తుందన్నారు. ప్రభుత్వము ఏర్పడి 30 నెలలు అయినప్పటికీ రాష్ట్రం లో ఎలాంటి అభివృద్ధి చేయకుండా కేంద్రం ఇచ్చిన 3కోట్ల 76 లక్షల నిధులతో మాత్రమే అభివృద్ధి చేస్తూన్నారన్నారు.రాష్ట్ర ప్రభుత్వం తన సొంత నిధులు ఖర్చు చేయడం లేదని,కేంద్రం సొమ్ముతో రాష్ట్రములో సోకులు సరికాదు అని బీజేపీ నాయకులు అన్నారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఆర్డిఓ రమణారెడ్డికి అందజేశారు. ఈ కార్యక్రమంలో 1టౌన్ పట్టణ ప్రధాన కార్యదర్శి లుకొంగరి వెంకటరమణ మూల రాజిరెడ్డి, బీజేపీ జిల్లా కార్యదర్శి చిల్లంచర్ల అభి,సీనియర్ నాయకులు బంటు సైదులు, కన్మంత్ రెడ్డి అశోక్ రెడ్డి,కొండేటి సరిత,జానాబాయ్, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు బంటు యాదగిరి, జిల్లా కార్యవర్గ సభ్యులు వెలుగు నాగరాజు, లక్ష్మారెడ్డి,మంద శివ, మొదాలా అశోక్, గొనె కవిత రెడ్డి, మండల సోములు, మున్సిపల్ కౌన్సిలర్ వెలుగు ఇందిరా, ఉబ్బపల్లి నంద,చిలుకూరి శ్యామ్, తదితరులుపాల్గొన్నారు.

## వారాంతపు సంతను సందర్శించిన తహసిల్దార్ మంగ

- సంతకు మంచి ప్రజాదరణ ఉందన్న వ్యాపారులు.

**నడిగూడెం, ఆగస్టు 18, ప్రజాజ్యోతి:**

మండల కేంద్రంలో నిర్వహిస్తున్న వారాంతపు సంతను తహసిల్దార్ మంగ, గ్రామ సర్పంచ్ దున్న శ్రీనివాస్ కలిసి మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా సంతలో కలియతిరుగుతూ వ్యాపారులను కలిసి సంత నిర్వహణ, వ్యాపార పరిస్థితులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.

**సంతకు మంచి ప్రజాదరణ.**

వారాంతపు సంతకు ప్రజల నుంచి మంచి ఆదరణ లభిస్తోందని పలువురు వ్యాపారులు తహసిల్దార్ మంగకు తెలిపారు. సంతకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎలగూరి నాగరాజు, వార్డు సభ్యులు దున్న లింగయ్య, గుండు మహేంద్ర ప్రసాద్, గ్రామస్తులు కాసాని వెంకన్న, వేపూరి సుధీర్, మాజీ వైస్ ఎంపీపీ గుండు శ్రీను, మాజీ ఎంపీటీసీ గుండు శీను, పాతకోట్ల శ్రీను, గుండు విజయరామారావు, ఎస్కే జలీల్, దాసరి శీను తదితరులు పాల్గొన్నారు.






## చిట్యాలలో గ్రామ పంచాయతీల అభివృద్ధిపై సమీక్ష

**చిట్యాల: ఆగస్టు 18 ప్రజా జ్యోతి.;**



చిట్యాల మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో గ్రామ పంచాయతీల అభివృద్ధి, సామర్థ్య వృద్ధి కార్యక్రమాల అమలుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పాల్గొని అధికారులతో అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్షించారు.ఈ సందర్భంగా గ్రామ పంచాయతీల్లో చేపడుతున్న అభివృద్ధి పనుల పురోగతి, మౌలిక వసతుల కల్పన, పారిశుద్ధ్యం, రోడ్లు, తాగునీటి సౌకర్యాలు, ప్రజలకు అందుతున్న సేవల నాణ్యత తదితర అంశాలపై చర్చించారు.అనంతరం ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలకు మెరుగైన సేవలు అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేసి గ్రామాలను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలని అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో సంబంధిత అధికారులు, సర్పంచులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పాపన్న గౌడ్ మహరాజ్ మూడొందల డెబ్బై ఆరవ వ జయంతి వేడుకలు

**పాలకవీడు, ఆగస్టు 18(ప్రజా జ్యోతి ):**



బహుజన విప్లవ వీరుడు తెలంగాణ శివాజీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహరాజ్ మూడొందల డెబ్బై ఆరవ వ జయంతి వేడుకలు పాలక వీడు మండల కేంద్రము లో జై గౌడ్ ఉద్యమం ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జై గౌడ ఉద్యమ సంఘం నాయకులు మాట్లాడుతూ పాపన్నగౌడ్ సేవలను సాహసాలను కొనియాడారు.నేటి యువత కూడా పాపన్న గౌడ్ మహరాజ్ ఆశయాలకు అనుగుణంగా నడుచుకొని బహుజన రాజ్య స్థాపనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.అలాగే ఈరోజు రాష్ట్ర ప్రభుత్వం హైదారాబాద్ లోని ట్యాంక్ బండ పై పాపన్న గౌడ్ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయడం కూడా బహుజనుల ఆత్మ గౌరవానికి ప్రతీక అని,ఈ మహత్తర కార్యక్రమానికి కృషి చేసిన ప్రతిఒక్కరికీ, రాష్ట్ర ప్రభుత్వం కు జై గౌడ్ ఉద్యమం సంఘం తరుపున ప్రత్యేక ధన్యవాదములు తెలుపుతూ అలాగే జనగామ జిల్లాకు కూడా పాపన్న గౌడ్ పేరుపెట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో జై గౌడ ఉద్యమ జిల్లా అధికార ప్రతినిధి బొల్లగాని సుబ్బు గౌడ్,జై గౌడ్ ఉద్యమ మండల అధ్యక్షులు వల్లపు దాసు వీరబాబు గౌడ్,జై గౌడ్ ఉద్యమ జిల్లా నాయకులు రావుల కోటయ్య గౌడ్,దొంతగాని ఆంజనేయులు గౌడ్, తెలంగాణ గౌడ సంఘ మండల అధ్యక్షులు పుట్ల నాగేశ్వరరావు గౌడ్,గౌడ సంఘ నాయకులు బొల్లగాని లింగయ్య గౌడ్,కొండ శ్రీనివాస్ గౌడ్,యల్లయ్య గౌడ్,సతీష్ గౌడ్,సైదులు గౌడ్,గోవర్ధన్ గౌడ్,నాగయ్య గౌడ్ తదిరులు పాల్గొన్నారు.

# దేవరకొండ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల తెలుగు లెక్చరర్ భాస్కర్ పై చర్యలు తీసుకోవాలి

**- సస్పెండ్ చేసి, ఆరోపణలపై సమగ్ర విచారణ జరపాలి విద్యార్థి సంఘాల డిమాండ్**



**దేవరకొండ, ఆగస్టు 18, (ప్రజా జ్యోతి) :**

దేవరకొండ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో తెలుగు లెక్చరర్‌గా పనిచేస్తున్న భాస్కర్, విద్యార్థినుల పట్ల అసభ్యంగా వ్యవహరించారనే ఆరోపణలపై తక్షణమే స్పందించి కఠిన చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశాయి. మంగళవారం బిఆర్ఎస్వి, ఏబీవీపీ మరియు ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో కళాశాల ఎదుట భారీ ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ, విద్యాబుద్ధులు నేర్పించాల్సిన లెక్చరర్ ఇలా విద్యార్థినుల భద్రతకు భంగం కలిగించేలా వ్యవహరించడం దురదృష్టకరమన్నారు.ఇలాంటి వారిపై లెక్చరర్ భాస్కర్‌ను తక్షణమే విధుల నుండి సస్పెండ్ చేయాలి.ఈ ఘటనపై ఉన్నతాధికారులతో సమగ్ర విచారణ జరిపించి వాస్తవాలను వెలుగులోకి తేవాలి.లెక్చరర్‌పై పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి, చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలి.కళాశాలలో విద్యార్థినులకు పూర్తి స్థాయి సురక్షితమైన వాతావరణం కల్పించాలి.కళాశాలల్లో విద్యార్థినుల రక్షణకు బాధ్యత వహించాల్సిన విద్యాశాఖ అధికారులు ఈ విషయంలో నిర్లక్ష్యం వహించకుండా వెంటనే స్పందించాలని, లేనిపక్షంలో ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ నిరసన కార్యక్రమంలో బిఆర్ఎస్వి రాష్ట్ర ఉపాధ్యక్షులు వేముల రాజు, దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ, ఏబీవీపీ నాయకులు గోపీచంద్, ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షులు బుడిగ వెంకటేష్, ముదిగొండ హరిదాస్ మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.




# గ్రామపంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలి

**- రూ.26 వేల కనీస వేతనం అమలు చేయాలి.. రెండో పీఆర్సీలో గుర్తింపు కల్పించాలి**

**- ఎంపీడీవో కార్యాలయం ఎదుట జీపీ కార్మికుల రెండు రోజుల దీక్ష.**

**నడిగూడెం, ఆగస్టు 18, ప్రజాజ్యోతి:**

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నడిగూడెం మండలంలోని జీపీ కార్మికులు మంగళవారం ఎంపీడీవో కార్యాలయం ఎదుట రెండు రోజుల దీక్షను ప్రారంభించారు.ఈ సందర్భంగా మండల జీపీ వర్కర్స్ అధ్యక్షుడు సుభాని మాట్లాడుతూ రాష్ట్రంలోని 12,769 గ్రామపంచాయతీల్లో సుమారు 53 వేల మంది ఉద్యోగులు, కార్మికులు పనిచేస్తున్నారని తెలిపారు. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు ప్రజలకు అంటువ్యాధులు, అనారోగ్యాలు సోకకుండా కార్మికులు నిరంతరం సేవలందిస్తున్నారని పేర్కొన్నారు. అయినప్పటికీ తమకు ఉద్యోగ భద్రత, పర్మినెంట్ సర్వీస్, కనీస వేతనాలు, పీఆర్సీ, ఈఎస్ఐ, ప్రమాద బీమా, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఎన్నికల సమయంలో గ్రామపంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేసి కనీస వేతనాలు అమలు చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో హామీ ఇచ్చిందని, ప్రభుత్వం ఏర్పడి రెండున్నరేళ్లు గడిచినా హామీలను అమలు చేయకపోవడం బాధాకరమన్నారు. ఆగస్టు 18, 19 తేదీల్లో నిర్వహిస్తున్న దీక్షల ద్వారా తమ సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి తక్షణమే పరిష్కరించాలని కోరుతున్నట్లు తెలిపారు.

**ప్రధాన డిమాండ్లు.**



గ్రామపంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలి.కనీస వేతనం రూ.26,000 ప్రకటించాలి.జీవో నంబర్ 51ను సవరించాలి.మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలి.బిల్ కలెక్టర్లకు స్పెషల్ స్టేటస్ కల్పించాలి.రెండో పీఆర్సీలో గ్రామపంచాయతీ కార్మికులకు గుర్తింపు కల్పించాలి.ఈఎస్ఐ, ప్రమాద బీమా, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలి.ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ, బీఆర్ఎస్ నాయకులు ఎస్కే జలీల్, జీపీ వర్కర్లు చీమట నాగరాజు, వీరస్వామి, చాపల వెంకన్న, రావుల రామయ్య, శీను, సూర్యనారాయణ, వెంకన్న, రాములు, అశోక్, వెంకటమ్మ, గురవమ్మ తదితరులు పాల్గొన్నారు.

# కొమ్మల గ్రామంలో ఘనంగా సర్దార్ పాపన్న గౌడ్ జయంతి వేడుకలు

**తుంగతుర్తి,(జాజిరెడ్డిగూడెం), ఆగస్టు 18, ( ప్రజా జ్యోతి ) :**



జాజిరెడ్డిగుడెం మండలంలోని కొమ్మల, కోమటి పల్లి గ్రామంలో బహుజన చక్రవర్తి శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలను గౌడ కుల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ చౌరస్తాలో ఏర్పాటు చేసిన పాపన్న గౌడ్ చిత్రపటానికి కుల పెద్దలు, యువకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో కొమ్మల గ్రామ గౌడ కుల సంఘం అధ్యక్షుడు శిగ రంజిత్ మాట్లాడుతూ.. బహుజన రాజ్యాధికారం కోసం పోరాడిన ధీశాలి సర్దార్ పాపన్న గౌడ్ అని కొనియాడారు. దొరల అహంకారాన్ని, అరాచకాలను, మొగలాయిల దౌర్జన్యాలను ఎదిరించి తెలంగాణ ప్రాంతాన్ని కాపాడిన వీరుడని ఆయన స్మరించుకున్నారు. అలాంటి మహనీయుడి జయంతి ఉత్సవాలను తమ గ్రామంలో గౌడ కులస్తులు మరియు కులాల అతితంగా ఘనంగా నిర్వహించడం గర్వకారణంగా ఉందన్నారు. పాపన్న గౌడ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ జయంతి వేడుకల్లో గ్రామ సర్పంచ్ కుంట్టిగోర్ల శ్రీనివాస్, గౌడ కుల పెద్దలు చమకురి ఎల్లయ్య, వెంకటయ్య, శ్రీ కంఠమ మహేశ్వర స్వామి సురంబ దేవి, శ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లి వన మైసమ్మ గుడి చైర్మన్ కుక్కడపు సైదులు అలాగే కుల పెద్దలు రాచకొండ వీరభద్రం, గుండగాని నాగయ్య, బుర్ర సోమయ్య, శిగ నరసింహ స్వామి, నిమ్మల సైదులు, చిత్తలూరు తిరుపతయ్య, తండారుపల్లి లింగయ్య, శ్రీనివాస్, బుషిగంపల వెంకన్న , సర్వయ్య, కుక్కడపు ముత్తయ్య, వేములకొండ వెంకన్న, శ్రీను, రాచకొండ వెంకటేశం, పనస వెంకన్న, గుణగంటి విరన్న, వెంకన్న,శిగ యాకస్వామి, అంజయ్య, కిష్టయ్య, వెంకన్నలతో పాటు మరి కొంత మంది పెద్దలు గౌడ యువకులు భూపతి, ఉపేందర్, జిక్కి సంపత్, బుర్ర జనార్దన్, శిగ గిరి, లింగుస్వామి మరియు గ్రామ పెద్దలు, అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# జిల్లా ఉత్తమ తహసిల్దార్ ఎల్. మంగకు ఘన సన్మానం

## - ప్రజలకు అందుబాటులో ఉంటూ మరిన్ని అవార్డులు అందుకోవాలి.

## - సర్పంచ్ దున్నా శ్రీనివాస్

**నడిగూడెం, ఆగస్టు 18, ప్రజాజ్యోతి:**



జిల్లా స్థాయి ఉత్తమ తహసిల్దార్ అవార్డు పొందిన నడిగూడెం మండల తహసిల్దార్ ఎల్. మంగను నడిగూడెం గ్రామ సర్పంచ్ దున్నా శ్రీనివాస్ తన పాలకవర్గ సభ్యులతో కలిసి మంగళవారం తహసిల్దార్ కార్యాలయంలో శాలువాతో ఘనంగా సన్మానించి అభినందించారు.ఈ సందర్భంగా సర్పంచ్ దున్నా శ్రీనివాస్ మాట్లాడుతూ మండల ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, వారి సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు ప్రత్యేక చొరవ తీసుకోవాలని తహసిల్దార్‌ను కోరారు. ప్రజల మన్ననలు పొందుతూ భవిష్యత్తులో మరిన్ని అవార్డులు అందుకుని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. అలాగే నడిగూడెం మండల అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని కోరారు.జిల్లా స్థాయి ఉత్తమ తహసిల్దార్‌గా ఎంపికైన ఎల్. మంగను సర్పంచ్, పాలకవర్గ సభ్యులు అభినందిస్తూ ఆమె సేవలను ప్రశంసించారు.సన్మానించిన వారిలో ఉప సర్పంచ్ ఎలగూరి నాగరాజు, వార్డు సభ్యులు దున్నా శ్రీకాంత్, దున్నా లింగయ్య, బాణాల సతీష్ కుమార్, గుండు మహేందర్ ప్రసాద్ తదితరులు ఉన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయుడికి, ఉపాధ్యాయుల సన్మానం

**నకిరేకల్, ఆగస్టు 18 (ప్రజా జ్యోతి):**




బాలుర సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల (చెరువుగట్టు) ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ ఇ. నర్సింగరావు ఉత్తమ అధ్యాపకుడిగా ఎంపికయ్యారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా నల్గొండ జిల్లా కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, జిల్లా కలెక్టర్ బడుగు చంద్రశేఖర్ చేతుల మీదుగా ఆయన ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతో పాటు క్రమశిక్షణ, వ్యక్తిత్వ వికాసం, పాఠశాల అభివృద్ధికి చేస్తున్న కృషిని గుర్తించి ఈ గౌరవం దక్కింది.ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు మంగళవారం రోజు నర్సింగరావును శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా నర్సింగరావు మాట్లాడుతూ..ఉత్తమ అధ్యాపకుడిగా ఎంపికై ప్రశంసా పత్రం అందుకోవడం ఆనందంగా, గర్వంగా ఉందన్నారు.విద్యార్థుల విద్యా ప్రగతికి మరింత శ్రద్ధతో పనిచేస్తూ, వారు ఉన్నత లక్ష్యాలను చేరుకునేలా కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శశిధర్, ప్రసాద్, మధుకర్, మహేందర్, నగేష్‌తో పాటు ఇతర ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

# వల్లాలలో ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి

**శాలిగౌరారం, ఆగస్టు 18 (ప్రజా జ్యోతి):**

శాలిగౌరారం మండల పరిధిలోని వల్లాల గ్రామంలో కల్లుగీత సహకార సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ముఖ్యఅతిథిగా హాజరైన తహసీల్దార్ కే. మాధవరావు కేక్ కట్ చేసి పాపన్న గౌడ్ చిత్రపటానికి నివాళులర్పించారు.ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ...గోల్కొండ కోటపై బహుజన ఆత్మగౌరవ పతాకాన్ని ఎగురవేసి, బహుజనులు తలుచుకుంటే ఏదైనా సాధించగలరని నిరూపించిన మహావీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు కొంపెల్లి వెంకన్న గౌడ్, మాజీ అధ్యక్షుడు కట్టగూరి శీను గౌడ్, డైరెక్టర్లు కారింగుల వెంకన్న గౌడ్, మాధగోని సైదులు గౌడ్, నాగయ్య గౌడ్, కృష్ణయ్య గౌడ్, గోపి గౌడ్, పోగుల శంకరయ్య గౌడ్, కట్టగూరి బాలకృష్ణ గౌడ్, భూపతి సత్తయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# అడవి దేవులపల్లి కి యధావిధిగా బస్సులు నడపాలంటూ...!

## - ఆర్టీసీ అధికారికి ప్రయాణికుల వినతి

**మిర్యాలగూడ,ఆగస్టు 18, (ప్రజాజ్యోతి):**

మిర్యాలగూడ ఆర్టీసీ డిపో నుంచి అడవిదేవులపల్లి గ్రామానికి యధావిధి గా ఉదయం 8:00 గంటలకు తప్పనిసరిగా బస్సు నడపాలని కోరుతూ ప్రయాణికులు మంగళవారం ఉదయం ఆర్టీసీ అధికారులకు వినతిపత్రం అందజేశారు. కొన్ని సంవత్సరాలుగా మిర్యాలగూడ నుంచి అడవిదేవులపల్లి మండల కేంద్రానికి ఉదయం 8 గంటలకు బస్సు నడిపే వారని ఇటీవల బస్సు నడిపే సమయాన్ని ఉదయం 8:30 నిమిషాలకు మార్చారని, తద్వారా విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నట్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అడవిదేవులపల్లి మండల కేంద్రానికి ఉదయం 8:00 గంటలకు బస్సు నడిపితే మండల పరిధిలోని పాఠశాలలకు ఉపాధ్యాయులు సమయానికి చేరుతారని, ఒత్తిడి ఉందని సాకు చెప్పి బస్సు నడిచే వేళలు మార్చడం సరికాదని వాపోయారు.అదేవిధంగా అడవిదేవులపల్లి మండల కేంద్రం నుంచి ప్రతి రోజు నడిచే విధంగా సాయంత్రం 4 :20 గంటల వరకు మిర్యాలగూడకు బస్సు నడిచే విధంగా చూడాలని మార్పులు చేసి ఇబ్బందులకు గురి చేయవద్దని వారు అధికారులను కోరుతున్నారు.ప్రయాణికుల ఇబ్బందులను దృష్టి లో పెట్టుకొని బస్సు వేళల్లో చేసిన మార్పులను ఉపసంహరించుకొని,యధావిధిగా అడవిదేవులపల్లి మండల కేంద్రానికి ఉదయం 8:00 గంటలకు బస్సులు నడిపించేందుకు చొరవ తీసుకోవాలని కోరుతున్నారు.



## గుడిపల్లిలో వాన దేవుడి కరుణ కోసం వరద పాశం పూజలు

**దేవరకొండ,గుడిపల్లి, ఆగస్టు 18 ( ప్రజా జ్యోతి ) :**

గుడిపల్లి మండలంలోని గుడిపల్లి గ్రామంలో వర్షాలు సమృద్ధిగా కురిసి, గ్రామం సుభిక్షంగా ఉండాలని కాంక్షిస్తూ గుడిపల్లి గ్రామంలోని రామసాని బండ వద్ద శివయ్యకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వాన దేవుడి కరుణ కోసం సాంప్రదాయబద్ధంగా బండ పైన వరద పాశం ,పాయసం పోసి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ కమిటీ చైర్మన్ పోశంరెడ్డి వెంకటరెడ్డి మరియు ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ఘనంగా ఏర్పాటు చేశారు. ఈ పూజా కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ కున్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, బండపై వరద పాశాన్ని పోసి పూజలను ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, భక్తులు మాట్లాడుతూ.. గ్రామంలో కరువు కాటకాలు రాకుండా, సకాలంలో వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని శివయ్యను వేడుకున్నట్లు తెలిపారు. అనంతరం అక్కడికి విచ్చేసిన ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, గ్రామ ప్రజలు ఎంతో భక్తిశ్రద్ధలతో, ఆనందంగా ఆ పాయసాన్ని ప్రసాదంగా స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# ఉద్యమకారులను గౌరవిస్తామంటూ విగ్రహాల తొలగింపా?

## - పెద్ది విగ్రహాన్ని తొలగించడం ప్రజాస్వామ్యానికి విరుద్ధం యథాస్థానంలో పునఃప్రతిష్ఠించాలి

**తుంగతుర్తి, ఆగస్టు 18, (ప్రజా జ్యోతి):**



తెలంగాణ ఉద్యమకారుడు, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి విగ్రహాన్ని తొలగించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు, మాజీ ఎంపీపీ తాటికొండ సీతయ్య అన్నారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ... ఉద్యమకారులను గౌరవిస్తామని ఒకవైపు గొప్పలు చెబుతూ, మరోవైపు పెద్ది సుదర్శన్ రెడ్డి విగ్రహాన్ని మున్సిపల్ అధికారులతో తొలగించడం విచారకరమని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన పెద్ది సుదర్శన్ రెడ్డి సేవలను గుర్తించి ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేశారని, అలాంటి ఉద్యమకారుడి విగ్రహాన్ని తొలగించడం ఉద్యమకారులను అవమానించడమేనని అన్నారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలను రెచ్చగొట్టేలా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తోందని ఆరోపించారు. తక్షణమే ప్రభుత్వం, మున్సిపల్ అధికారులు స్పందించి పెద్ది సుదర్శన్ రెడ్డి విగ్రహాన్ని యథాస్థానంలో పునఃప్రతిష్ఠించాలని డిమాండ్ చేశారు. ఉద్యమకారుల త్యాగాలను గౌరవిస్తూ వారి గౌరవానికి భంగం కలగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సీతయ్య కోరారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు గుండగాని రాములు గౌడ్, తునికి సాయిలు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ‘బాల భక్త సమాజం’ నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక

## - నూతన అధ్యక్షుడిగా గుర్రం శ్రీనివాస్

## - ఆలయ పురోభివృద్ధికి సమష్టిగా కృషి చేయాలి: మాచర్ల సంతోష్ కుమార్

**చౌటుప్పల్, ఆగస్టు 18 ( ప్రజా జ్యోతి ):**



కొయ్యలగూడెం శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవస్థాన అనుబంధ ‘బాల భక్త సమాజం’ నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆలయ ప్రాంగణంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు మాచర్ల సంతోష్ కుమార్ అధ్యక్షతన, గ్రామ పెద్దల సమక్షంలో నిర్వహించిన



సర్వసభ్య సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. అధ్యక్షుడిగా గుర్రం శ్రీనివాస్, ఉపాధ్యక్షుడిగా బడుగు నరసింహ, ప్రధాన కార్యదర్శిగా సూరపెల్లి భాస్కర్, సహాయ కార్యదర్శిగా పాలాది పాండు, కోశాధికారిగా పొట్టబత్తిని శ్రీరాములు ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా జల్ల పాండు, రచ్చ వెంకటేశం, కుడికాల శ్రీనివాస్, జల్ల శివయ్య, భువనగిరి లక్ష్మీపతి, వర్కల రాజు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా మాచర్ల సంతోష్‌కుమార్ మాట్లాడుతూ.. నూతన కార్యవర్గం ఆలయ సమగ్ర పురోభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. వార్షిక బ్రహ్మోత్సవాలు, ఇతర భక్తి కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించేందుకు సమన్వయంతో పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జల్ల పవన్ కుమార్, చేనేత సహకార సంఘం అధ్యక్షుడు జల్ల కోటేశ్వర్, నాయకుడు కైరంకొండ అశోక్, గ్రామ ప్రముఖులు, భక్తులు పాల్గొన్నారు.

# భూసేకరణ పనులు వేగవంతం చేయాలి..

## - రైతులకు నష్టపరిహారం, పునరావాస ప్యాకేజీలు త్వరగా అందించాలి..

## - గ్రామాల వారీగా ప్రత్యేక బృందాలతో సమస్యల పరిష్కరించాలి..- జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్



**నల్లగొండ ఆగస్టు 18,(ప్రజా జ్యోతి ):**

ఇరిగేషన్ ప్రాజెక్టుల భూసేకరణ పనులను వేగవంతం చేసి, రైతులకు నష్టపరిహారం, పునరావాస ప్యాకేజీలను త్వరితగతిన అందించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో భూసేకరణ, పునరావాసంపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రతి గ్రామానికి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి రైతులకు పునరావాస ప్యాకేజీలపై అవగాహన కల్పించాలని సూచించారు. క్షేత్రస్థాయిలో రైతుల సమస్యలను గుర్తించి అక్కడికక్కడే పరిష్కరించాలని, చెల్లింపుల్లో జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. భూసేకరణ ప్రక్రియను త్వరగా పూర్తి చేసి రైతులకు సాగునీరు అందేలా సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. సమావేశంలో అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, భూసేకరణ స్పెషల్ కలెక్టర్ ఆర్.డి. మాధవి, ఆర్డీవోలు, ఇరిగేషన్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అధికారులు పాల్గొన్నారు.

# నేర మార్గం వీడండి,.. సన్మార్గంలో జీవించండి.!

- సమాజంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఉపేక్షించం

-- మళ్లీ నేరాలకు పాల్పడితే చర్యలు తప్పవు

- మిర్యాలగూడ డీఎస్ పి జి.రవి

**హాలియా,ఆగస్టు18(ప్రజా జ్యోతి)**



సమాజంలో ప్రశాంత వాతావరణానికి భంగం కలిగిస్తూ నేరాలకు పాల్పడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని మిర్యాలగూడ ఇన్‌చార్జి డీఎస్ పి జి.రవి స్పష్టం చేశారు.నేరాల నియంత్రణలో భాగంగా హాలియా సర్కిల్ కార్యాలయంలో మంగళవారం రౌడీ షీటర్లకు కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు.రౌడీషీటర్ల ప్రస్తుత ప్రవర్తన,వారిపై ఉన్న పాత కేసులు,దైనందిన కార్యకలాపాల గురించి పోలీసులు వివరాలు సేకరించారు.గతంలో నేర చరిత్ర ఉన్నప్పటికీ ప్రస్తుతం చట్టబద్ధమైన జీవనం సాగిస్తూ కుటుంబంతో సంతోషంగా గడపాలని డీఎస్పీ సూచించారు. గొడవలు,బెదిరింపులు, దౌర్జన్యాలు అక్రమ కార్యకలాపాలకు పూర్తిగా దూరంగా ఉండాలని హితవు పలికారు.చట్టాన్ని ఉల్లంఘించి మళ్లీ నేరాలకు పాల్పడితే ఎలాంటి ఒత్తిళ్లకు తలొగ్గకుండా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అనుమానాస్పద వ్యక్తులతో తిరగడం,వివాదాల్లో జోక్యం చేసుకోవడం యువతను నేరాల వైపు ప్రోత్సహించడం వంటి పనులు చేయవద్దని కోరారు.పోలీసులు నిర్వహించే కౌన్సెలింగ్ కార్యక్రమాల ముఖ్య ఉద్దేశం ఎవరినీ వేధించడం కాదని,రౌడీషీటర్లలో మార్పు తీసుకువచ్చి సాధారణ పౌరులుగా జీవించేలా ప్రోత్సహించడమేనని స్పష్టం చేశారు.సమాజంలో చట్టవ్యతిరేక కార్యకలాపాలు జరుగుతున్నా లేదా ప్రజలకు భంగం కలిగినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.రౌడీషీటర్ల కదలికలపై నిరంతరం పోలీసు నిఘా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో హాలియా సీఐ ఎస్.రాఘవరావు,సాగర్ సీఐ శ్రీను నాయక్,ఎస్ఐలు బండి సాయి ప్రశాంత్,నరేష్, విజయ్‌కుమార్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## తాటి చెట్టు నుంచి జారిపడి గీత కార్మికుడికి తీవ్ర గాయాలు

- తీవ్రంగా గాయపడిన మహేష్ గౌడ్..

సూర్యాపేట ఏరియా ఆస్పత్రికి తరలింపు

**నాగారం ఆగస్టు 18 ప్రజా జ్యోతి.**



తాటి చెట్టు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు జారిపడి ఓ గీత కార్మికుడు తీవ్రంగా గాయపడిన ఘటన నాగారం మండలంలోని ఈటూరు గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది.గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. ఈటూరు గ్రామానికి చెందిన మొగుళ్ల మహేష్ గౌడ్ గీత కార్మికుడిగా పనిచేస్తూ తాటి చెట్ల నుంచి కల్లు తీసి విక్రయిస్తూ జీవనం సాగిస్తున్నాడు. రోజువారీగా తాటి చెట్లు గీయడానికి వెళ్లిన మహేష్ మంగళవారం ఉదయం సుమారు 6 గంటల సమయంలో తాటి చెట్టు ఎక్కాడు. అయితే అనూహ్యంగా చెట్టు పైనుంచి జారిపడి కిందపడటంతో తీవ్ర గాయాలయ్యాయి.ఈ ప్రమాదంలో మహేష్ కాలుకు తీవ్ర గాయమైందని, వెంటనే కుటుంబ సభ్యులు, గ్రామస్తులు అతడిని చికిత్స నిమిత్తం సూర్యాపేట ఏరియా ఆస్పత్రికి తరలించినట్లు తెలిపారు. తాటి చెట్లు ఎక్కే గీత కార్మికులకు భద్రతా చర్యలు కల్పించాలని పలువురు కోరుతున్నారు.

# గద్దర్ ఉద్యమ స్ఫూర్తిని భావితరాలకు అందించాలి..

- "ప్రజా యుద్ధ నౌక గద్దర్" డాక్యుమెంటరీ పోస్టర్ ఆవిష్కరణ..

- పీడిత ప్రజల గొంతుకగా కోట్లాది మందిని ఉద్యమాల వైపు నడిపించిన మహనీయుడు..

- మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

**నల్గొండ ఆగస్టు 18,(ప్రజాజ్యోతి ):**




ప్రజా ఉద్యమాలకు చిరునామాగా నిలిచిన గద్దర్ పీడిత ప్రజల గొంతుకగా తన ఆట, పాటలతో కోట్లాది మందిని ఉద్యమాల వైపు నడిపించిన మహనీయుడని రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి కొనియాడారు. గద్దర్ జీవితం, ఆయన ఉద్యమ ప్రస్థానం, పోరాట స్ఫూర్తిని భావితరాలకు పరిచయం చేయడం అభినందనీయమన్నారు."ప్రజా యుద్ధ నౌక గద్దర్" పేరుతో రూపొందిస్తున్న డాక్యుమెంటరీ పోస్టర్‌ను మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. గద్దర్ అన్న అంటే తనకు, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ప్రత్యేకమైన అభిమానమని తెలిపారు. గద్దర్ సేవలను, ఆయన ఉద్యమ స్ఫూర్తిని గుర్తిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఆయన పేరుతో గద్దర్ సినీ అవార్డులను అందిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు.గద్దర్ తన పాటల ద్వారా సామాన్య ప్రజల సమస్యలను ప్రపంచానికి చాటారని, పీడితులు, అణగారిన వర్గాల తరఫున గొంతెత్తి ప్రజల్లో చైతన్యం నింపారని మంత్రి పేర్కొన్నారు. ఆయన జీవితంలోని ఉద్యమ ప్రస్థానం, పోరాట పటిమ, ప్రజా సమస్యలపై చేసిన పోరాటం, భావితరాలకు తెలియని అనేక అంశాలను డాక్యుమెంటరీ రూపంలో ప్రజల ముందుకు తీసుకురావడం గొప్ప ప్రయత్నమన్నారు.గద్దర్ కుమార్తె వెన్నెల చేపట్టిన ఈ ప్రయత్నానికి ప్రభుత్వం తరఫున పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి స్పష్టం చేశారు. గద్దర్ ఆశయాలు, ఆయన అందించిన పోరాట స్ఫూర్తి, ప్రజా చైతన్య సందేశం భావితరాలకు చేరేలా చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు.గద్దర్ జీవితం కేవలం ఒక కళాకారుడి ప్రస్థానం మాత్రమే కాదని, అది ప్రజా ఉద్యమాలు, సామాజిక చైతన్యం, పీడిత ప్రజల హక్కుల కోసం సాగిన పోరాట చరిత్ర అని మంత్రి పేర్కొన్నారు. ఆయన పాట, మాట, ఆట ద్వారా సమాజంలో మార్పు కోసం చేసిన కృషిని భావితరాలు తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.



# మాజీ ఎమ్మెల్యే మాట్లాడిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాము..

## - మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు

**చండూరు, ఆగస్టు,18(ప్రజా జ్యోతి):**

మున్సిపాలిటీలో మంగళవారం నాడు ప్రభుత్వ అతి గృహం నందు స్థానిక మున్సిపల్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ మరియు కాంగ్రెస్ నాయకులు ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి నిన్న నిర్వహించిన ప్రభుత్వ వ్యతిరేక ధర్నాలో చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల విషయంలో బిఆర్ఎస్ నాయకులు ప్రజలను తప్పుదోవ పట్టించేలా తప్పుడు ప్రచారం చేస్తున్నారని, ప్రభుత్వ అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలపై వాస్తవాలను ప్రజలకు వివరించకుండా రాజకీయ లబ్ధి కోసం ఆరోపణలు చేయడం సరికాదన్నారు. కొన్ని దశాబ్దాల కాలంగా బస్సు షెల్టర్ల కోసం ఎదురుచూస్తున్న చండూరు ప్రజల వారి కోరిక మేరకు స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి తమ తల్లి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆర్థిక సహకారంతో బస్ షెల్టర్ నిర్మాణం ప్రారంభిస్తే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ప్రజలకు అది అవసరం లేదని మాట్లాడటం, దాని నిర్మాణం మొదట పండ్ల బండ్ల దగ్గర నిర్మిస్తామని చెప్పి వారి దగ్గర 12 లక్షలు తీసుకున్నారని ఆరోపించడం, స్థానిక మున్సిపాలిటీ చైర్మన్ డబ్బులు తీసుకున్నారని, వైన్ షాపుల దగ్గర, పండ్ల బండి వారి దగ్గర, ప్రైవేట్ హాస్పిటల్స్ వద్ద, కాంట్రాక్టర్ల దగ్గర, రియల్ ఎస్టేట్ వ్యాపారుల దగ్గర లక్షల రూపాయలు తింటున్నారని దేవుని దగ్గర ప్రమాణం చేస్తానని మాట్లాడారని, మీ మాట ప్రకారం మేము శనివారం ఉదయం 9:00 గంటలకు నేను, మున్సిపాలిటీ పాలకవర్గం అందరం మేము ఒక్క రూపాయి కూడా తీసుకోలేదని ప్రమాణం చేస్తామని, మేము డబ్బులు తీసుకున్నట్లు మీరు ప్రమాణం చేయాలని అన్నారు. ఎక్కడైనా ఒక రూపాయి తీసుకున్నట్లు నిరూపిస్తే నేను చైర్మన్ పదవికి రాజీనామా చేస్తానని, రాజకీయాలకు శాశ్వతంగా దూరంగా ఉంటానని... నువ్వు రాజకీయాలకు శాశ్వతంగా దూరంగా కావడానికి సిద్ధమా..? అని అన్నారు. కాంగ్రెస్ మున్సిపాలిటీ అధ్యక్షులు ఐతరాజు మల్లేష్ మాట్లాడుతూ కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఒక మాజీ ఎమ్మెల్యే అని మరిచిపోయి, కల్లు తాగిన కోతిలామాట్లాడుతున్నారని,కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి గురించి అనుచిత వ్యాఖ్యలు చేస్తే చండూరులో అడుగుపెట్ట నివ్వబోమని అన్నారు. పండ్ల బండి వ్యాపారులు, వైన్స్ యాజమాన్యం ప్రెస్ మీట్



లో పాల్గొని ఎవరికీ ఎవరు కూడా ఒక రూపాయి ఇవ్వలేదని, మున్సిపల్ చైర్మన్ పై అబాండాలు మోపితే సహించమని, మేమందరం శనివారం గుడికి వచ్చి డబ్బులు ఎవరికి ఇవ్వలేదని ప్రమాణం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బూతరాజు దశరథ, కౌన్సిలర్లు బుషిపాక వాసు, కోడి సుష్మ వెంకన్న, మాజీ సర్పంచ్ కోడిగిరి బాబు, కో ఆప్షన్ సభ్యులు ఖలీల్, మొగుదాల వెంకన్న, షరీఫ్, మున్సిపాలిటీ యూత్ ప్రెసిడెంట్ కన్నబోయిన నాగరాజు, చేనేత సహకార సంఘం డైరెక్టర్లు ఏలే శ్రీను , జూలూరు వెంకటేశం, పన్నాల లింగయ్య, కారింగు రామ్మూర్తి, బొమ్మరబోయిన వెంకటేశం, పున్న సైదులు, సమీర్,బుషిపాక సురేష్, కారింగు మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# జానపద కళలకు గుర్తింపు.. కళాకారుల సంక్షేమమే లక్ష్యం

## - మండల అధ్యక్షుడిగా అమరవరపు సతీష్



**గరిడేపల్లి, ఆగస్టు 18 (ప్రజాజ్యోతి):**

గరిడేపల్లి మండల జానపద కళాకారుల నూతన కమిటీని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా అమరవరపు సతీష్ ఎన్నికయ్యారు. సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల కేంద్రంలోని పగిడిమర్రి రంగనాథ్ ఫంక్షన్ హాల్‌లో రాష్ట్ర జానపద కళాకారుల సంఘం ఆదేశాల మేరకు నియోజకవర్గ జానపద కళాకారుల సంఘం అధ్యక్షుడు దొంతగాని సత్యనారాయణ గౌడ్, ప్రధాన కార్యదర్శి గోపిరెడ్డి జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో నూతన కమిటీని ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి జిల్లా సంఘం మహిళా అధ్యక్షురాలు ఆకారపు జయ,జిల్లా మహిళా సంఘం సభ్యురాలు ఏసిరెడ్డి కామేశ్వరమ్మ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.నూతన కమిటీలో గౌరవ సలహాదారుగా వెంకటరమణ, గౌరవ అధ్యక్షుడిగా బాదే నర్సయ్య, మండల ప్రధాన కార్యదర్శిగా గంగుల సైదులు, ఉపాధ్యక్షులుగా గోధుమల ఈశ్వరమ్మ, ప్రచార కార్యదర్శిగా చామకూరి వీరస్వామి, మహిళా కార్యదర్శిగా జలగం భువనేశ్వరి, సహాయ కార్యదర్శిగా తాళ్లూరి సైదాచారి, కోశాధికారిగా చామకూరి రామకృష్ణ ఎంపికయ్యారు.సభ్యులుగా కుసుమ సాయి కిరణ్ రెడ్డి, అమరారపు సుధాకర్, పల్లె నిర్మలలను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ.. జానపద కళలను పరిరక్షించడంతో పాటు కళాకారుల హక్కులు, సంక్షేమం కోసం నూతన కమిటీ సమష్టిగా కృషి చేయాలని ఆకాంక్షించారు. మండలంలోని జానపద కళాకారులను ఏకతాటిపైకి తీసుకువచ్చి, జానపద కళలకు మరింత గుర్తింపు తీసుకురావడంతో పాటు కళాకారుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని నూతన కమిటీ సభ్యులు తెలిపారు.

# ఘనంగా హనుమాన్ చాలీసా పారాయణం

**కొండమల్లేపల్లి, ఆగస్టు 18,(ప్రజాజ్యోతి):**

మండల పరిధిలోని కొలుముంతలపహాడ్ గ్రామంలోని ఆంజనేయస్వామి దేవాలయంలో మంగళవారం హనుమాన్ చాలీసా పారాయణ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాన్ని శుభ్రపరిచి, ఆంజనేయస్వామి విగ్రహానికి అభిషేకం నిర్వహించి ప్రత్యేక అలంకరణ చేశారు. అనంతరం భక్తులు హనుమాన్ చాలీసా పారాయణంతో పాటు హనుమాన్ భజన కార్యక్రమాల్లో పాల్గొన్నారు.ప్రతి మంగళవారం ఉదయం 7 గంటలకు ఆంజనేయస్వామి ఆలయం వద్ద హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. గ్రామస్తులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో వింజమూరు చంద్రమౌళి, భత్తుల పరమేశ, నూతనగంటి జగన్, గాజుల కుశాల్, ఏరుకొండ రాము, లచ్చిరాం నాయక్, జయశ్రీ, బొడ్డుపల్లి యాదయ్య, బొడ్డుపల్లి యాదగిరి, ఎలిజర్ల శ్రీను, బొడ్డుపల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.



ప్రజాజ్యోతి

బుధవారం 19 ఆగస్టు 2026

# బి ఎన్ తిమ్మాపురం గ్రామంలో ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలు

భువనగిరి మండలం బి ఎన్ తిమ్మాపురం,గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న 376 వ జయంతి ఉత్సవాలను గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద,భువనగిరి మాజీ సింగిల్ విండో చైర్మన్ ఎడ్ల సత్తిరెడ్డి సర్పంచ్ ఎడ్ల వెంకట్ రెడ్డి గార్ల ఆధ్వర్యంలో గౌడ సంఘం అధ్యక్షులు దంతూరి వెంకటేష్ గౌడ్ గారి సమక్షంలో ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా సర్పంచ్ ఎడ్ల వెంకట్ రెడ్డి మాట్లాడుతు,తెలంగాణ బహుజనుల, ఆత్మగౌరవానికి ధీరత్వానికి ప్రతీకగా నిలిచి సామాజిక సమానత్వం కోసం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చేసిన కృషి చరిత్రలో నిలిచిపోతుందని అన్నారు ఆయన,ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.గ్రామ గౌడ కులస్తులు మాట్లాడుతూ బస్వాపురం రిజర్వాయర్ లో మా గౌడ కులస్తులకు సంబంధించిన వ్యవసాయ భూములతో పాటు మా ఇండ్లు,మా కులవృత్తి జీవనా ధారమైన టువంటి తాటి ఈత చెట్లను పూర్తిగా నష్టపోయి జీవనోపా ధిని కోల్పోతు న్నామని మా బ్రతుకుదేరువు కోసం ప్రభుత్వం,మరోచోట తాటి ఈత చెట్ల వనం చూపించి మా గౌడ కులస్థులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సెక్రటరీ పెద్ద గౌడ్ దొంకేన మహేష్,గౌడ సంగం ఉపాధ్యక్షులు మెడబోయిన శివానంద్ ప్రధాన కార్యదర్శి నకిరేకంటి నరసింహ డైరెక్టర్లు కురిమిండ్ల బాలయ్య ఎరుకలు సత్యనారాయణ అన్నెపు కిష్టయ్య డొంకెన నరసింహ డొంకెన సత్తయ్య దంతూరి ఈశ్వరయ్య వార్డు సభ్యులు కవిత, హంసమ్మ, కవిత, రమేష్,గౌడ సంగం సభ్యులు, గ్రామ గౌడ కులస్తులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.





# ఊరు మారింది.. సిబ్బంది పాయె.!

## – ఇబ్రహీంపేట పంచాయతీకి తాళాలు

## – చీకటిలో వీధులు.. పొంగిపొర్లుతున్న మురుగు కాలువలు

## – ఖాళీ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలి గ్రామ ప్రజలు

**హాలియా,ఆగస్టు18(ప్రజా జ్యోతి)**




నల్గొండ జిల్లా అనుముల మండలం ఇబ్రహీంపేటలో గ్రామ పంచాయతీ కార్యాలయానికి తాళం వేలాడుతోంది. ప్రజాభిప్రాయాన్ని గౌరవిస్తూ ప్రభుత్వం ఈ గ్రామాన్ని పంచాయతీగా ప్రకటించి దాదాపు ఏడాది పూర్తవుతున్నా, ఒక్క ఉద్యోగిని కూడా నియమించకపోవడంతో పాలన పూర్తిగా స్తంభించిపోయింది.సుమారు రెండు వేల జనాభా కలిగిన ఈ గ్రామంలో కనీస పరిపాలన సాగించేందుకు సిబ్బంది లేకపోవడంపై స్థానిక ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.గతంలో హాలియా మున్సిపాలిటీలో విలీనమైన ఇబ్రహీంపేటను ప్రజల వినతుల మేరకు తిరిగి గ్రామ పంచాయతీగా పునరుద్ధరించారు.అయితే, ఆర్భాటంగా పంచాయతీ హోదా కల్పించిన ప్రభుత్వం, నిర్వహణకు కావలసిన ఉద్యోగులను కేటాయించడంలో తీవ్ర నిర్లక్ష్యం వహించింది.గడిచిన ఎనిమిది నెలల నుంచి ఏడాది కాలంగా ఎలక్ట్రిసిటీ లైన్మెన్,పారిశుద్ధ్య కార్మికులు, ఫీల్డ్ అసిస్టెంట్లతో పాటు అవుట్‌సోర్సింగ్ సిబ్బంది పోస్టులన్నీ ఖాళీగా పడి ఉన్నాయి.విద్యుత్ సమస్యలు తలెత్తితే పట్టించుకునే నాథుడు లేక వీధులు చీకటి అవుతున్నాయి.పారిశుద్ధ్య కార్మికులు లేకపోవడంతో డ్రైనేజీలు పొంగిపొర్లుతూ, వీధులన్నీ మురుగుమయంగా మారి వర్షాకాలంలో రోగాలు ప్రబలుతున్నాయి.మరోవైపు ఫీల్డ్ అసిస్టెంట్ లేకపోవడంతో గ్రామ పరిధిలోని ప్రభుత్వ భూములు అక్రమార్కుల పాలవుతున్నాయనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.పింఛన్లు, ప్రభుత్వ సర్టిఫికెట్లు,పట్టాదారు పాస్ పుస్తకాల కోసం ప్రజలు రోజూ కార్యాలయాల చుట్టూ తిరుగుతూ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.పంచాయతీని ఇచ్చి సిబ్బందిని ఇవ్వకపోవడం ప్రభుత్వ వైఫల్యానికి పరాకాష్ట అని, ఇబ్రహీంపేట ప్రజలను ప్రభుత్వం మోసం చేసిందని మండిపడుతున్నారు.ఇప్పటికైనా జిల్లా కలెక్టర్,స్థానిక ఎమ్మెల్యే వెంటనే స్పందించి ఖాళీగా ఉన్న పోస్టులను తక్షణమే భర్తీ చేసి గ్రామంలో ప్రాథమిక సౌకర్యాలు పునరుద్ధరించాలని ఇబ్రహీంపేట గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# ‘ ప్రాథమిక విద్య’ చిత్రానికి ప్రత్యేక బహుమతి..

## - జాతీయ స్థాయిలో ఉత్తమ వార్తా చిత్రంగా ఎంపిక..

**నల్గొండ ఆగస్టు 18, (ప్రజా జ్యోతి ):**



ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా ప్రెస్ క్లబ్ హైదరాబాద్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి ఫోటోగ్రఫీ పోటీల్లో ‘ప్రాథమిక విద్య’ అంశంపై తీసిన చిత్రానికి ది హాన్స్ ఇండియా ఫోటో జర్నలిస్ట్ ముచ్చర్ల శ్రీనివాస్ గౌడ్ ప్రత్యేక బహుమతికి ఎంపికయ్యారు. ఈ అవార్డును ఈ నెల 23న ఆదివారం హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో అందుకోనున్నారు. అదేవిధంగా కర్ణాటక మీడియా సంస్థ నిర్వహించిన జాతీయస్థాయి ఫోటోగ్రఫీ పోటీల్లో ఆయన తీసిన మరో వార్తా చిత్రం ఉత్తమ వార్తా చిత్రంగా ఎంపికైంది. ఫోటో జర్నలిజంలో విశేష ప్రతిభ కనబరుస్తున్న శ్రీనివాస్ గౌడ్‌కు గతంలోనూ పలు ఉత్తమ వార్తా చిత్రాలకు అవార్డులు లభించాయి. వరుసగా రాష్ట్ర, జాతీయ స్థాయిలో అవార్డులు సాధిస్తున్న ఆయనను పలువురు అభినందించారు.

# సర్పంచుల జేఏసీ జిల్లా అధ్యక్షురాలిగా మేకల పల్లవి అరవింద్ రెడ్డి..

## - జేఏసీ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలి..

## - మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి

## - సర్పంచుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాం..

## - గ్రామాల అభివృద్ధికి సర్పంచుల ఐక్యత అవసరం..- సర్పంచ్ పల్లవి అరవింద్ రెడ్డి

**నల్లగొండ ఆగస్టు 18,(ప్రజా జ్యోతి ):**



తెలంగాణ రాష్ట్ర సర్పంచుల జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) నల్లగొండ జిల్లా అధ్యక్షురాలిగా నల్లగొండ మండలం అన్నెపర్తి గ్రామ సర్పంచ్ మేకల పల్లవి అరవింద్ రెడ్డి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు.సర్పంచుల సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి కృషి చేయాలని కంచర్ల భూపాల్ రెడ్డి సూచించారు. గ్రామాల అభివృద్ధిలో సర్పంచుల పాత్ర కీలకమని, స్థానిక సంస్థలను బలోపేతం చేసే దిశగా జేఏసీ పనిచేయాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మేకల పల్లవి అరవింద్ రెడ్డి మాట్లాడుతూ..తనపై నమ్మకంతో జిల్లా అధ్యక్షురాలిగా బాధ్యతలు అప్పగించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలోని సర్పంచుల సమస్యలను ఐక్యంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానన్నారు. సర్పంచుల హక్కులు, గ్రామాల అభివృద్ధి కోసం అందరినీ కలుపుకొని ముందుకు సాగుతానని తెలిపారు.మండల పార్టీ అధ్యక్షులు దేప వెంకట్ రెడ్డితో పాటు నియోజకవర్గంలోని పలువురు సర్పంచులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు పల్లవి అరవింద్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.

# బహుజన రాజ్యస్థాపనే పాపన్న గౌడ్ ఆశయం

## - పాపన్న గౌడ్ ఆశయాలను యువత ముందుకు తీసుకెళ్లాలి

## - గరిడేపల్లి మండలంలో ఘనంగా 376వ జయంతి వేడుకలు

**గరిడేపల్లి,ఆగస్టు 18(ప్రజా జ్యోతి):**

బహుజన రాజ్యస్థాపనే లక్ష్యంగా పోరాడిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలను నేటి యువత ముందుకు తీసుకెళ్లాలని గౌడ సంఘం సూర్యాపేట జిల్లా జనరల్ సెక్రెటరీ గుండు రాంబాబు గౌడ్, ప్రజాగాయకుడు గద్దర్ బాదే నరసయ్య పిలుపునిచ్చారు. మంగళవారం గరిడేపల్లి మండలం కీతవారిగూడెం, పొనుగోడు గ్రామాల్లో పాపన్న గౌడ్ 376వ జయంతి వేడుకల ను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు పాపన్న గౌడ్ చిత్రపటాలకు పూలమాల లు వేసి నివాళులర్పించారు. బడుగు,బలహీన వర్గాలను ఏక తాటిపైకి తీసుకువచ్చి రాజ్యాధి కారం వైపు నడిపించిన మహనీ యుడు పాపన్న గౌడ్ అని కొని యాడారు.మొఘలాయి అరాచ కాన్ని ఎదిరించి పోరాడిన ఆయ న ధైర్యం,సాహసం,సామా జిక సమానత్వం,స్వాభి మానం నేటి తరానికి ఆదర్శమన్నారు.ట్యాంక్ బండ్‌పై పాపన్న గౌడ్ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయడం బహుజనుల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నా రు.అలాగే జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పేరు పెట్టాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమాల్లో గ్రామ సర్పంచ్ బొల్లెపల్లి రామనాథం గౌడ్,చనగాని పురుషోత్తం గౌడ్,



బొల్లెపల్లి శ్రీనివాస్ గౌడ్,పెండెం ధనమూర్తి,అమరగాని బక్కయ్య,నర్సింగ్ రవి,మండవ నాగేశ్వరరావు,గుండు సైదులు, నేలపట్ల వెంకటేశ్వర్లు,బత్తిని సైదులు,బత్తిని మహేష్, చామకూరి అంజి,పొలంపల్లి సైదులు,పొలంపల్లి అంజి, అనంతు కర్ణాకర్,కానుగు గురుస్వామి,నేలపట్ల సుదర్శన్, అనంతు వెంకన్న,కానుగు శివ, చిత్తలూరి శ్రీను,విరమళ్ళ వెంకటేష్,అనంతు సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# జీపీ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

**గరిడేపల్లి,ఆగస్టు 18(ప్రజా జ్యోతి):**

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో జీపీ వర్కర్లు మంగళవారం ఎంపీడీవో కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు.ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా నాయకుడు ఎస్.కె.యాకూబ్ మాట్లాడుతూ జీపీ కార్మికులను పర్మినెంట్ చేసి కనీస వేతనా లు,పీఆర్సీ,పీఎఫ్,ఈఎస్ఐ, ప్రమాద బీమా సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని,లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలను ఉధృతం చేస్తామని హెచ్చరించా రు.ఈ కార్యక్రమంలో జీపీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు కొండ సైదులు,ఉపాధ్యక్షుడు మచ్చ వీరస్వామి,గౌరవ అధ్యక్షు డు గోపగాని సత్యం,సహాయ కార్యదర్శి రావుల వెంకన్నతో పాటు పలువురు జీపీ కార్మికులు పాల్గొన్నారు.



# మాదకద్రవ్యాల సరఫరాను పూర్తిగా అరికట్టాలి..

## - రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్.

## - ప్రతి అధికారి బాధ్యతతో పనిచేయాలి..







**నల్గొండ ఆగస్టు 18,(ప్రజా జ్యోతి ):**

జిల్లాలో డ్రగ్స్ సరఫరా లేకుండా అన్ని శాఖల అధికారులు ప్రధాన బాధ్యతగా పనిచేయాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ అధికారులను ఆదేశించారు. నషా ముక్త్ భారత్ అభియాన్, డ్రగ్ ఫ్రీ ఇండియా క్యాంపెయిన్‌లో భాగంగా మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వివిధ శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో డ్రగ్స్ సరఫరా, వినియోగాన్ని పూర్తిగా అరికట్టేందుకు అధికారులు నిరంతరం నిఘా పెట్టి తనిఖీలు నిర్వహించాలని చెప్పారు. ప్రతి అధికారి బాధ్యతతో పనిచేస్తూ డ్రగ్స్ నిర్మూలనకు కృషి చేయాలన్నారు. మెడికల్ కాలేజీలు, కళాశాలలు, పాఠశాలల్లో విద్యార్థులకు డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలపై అవగాహన సదస్సులు నిర్వహించాలని ,ప్రతి పాఠశాలలో యాంటీ డ్రగ్స్ కమిటీ ఏర్పాటు చేయాలని, పాఠశాలల పరిసరాల్లో పాన్ షాపులు లేకుండా చర్యలు తీసుకోవాలని ,ముఖ్యంగా హైస్కూల్ విద్యార్థులకు డ్రగ్స్ దుష్ప్రభావాలపై విస్తృతంగా అవగాహన కల్పించాలని, ప్రభుత్వ హాస్టళ్లలో వార్డెన్లు ప్రత్యేక బాధ్యత తీసుకుని విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు, వారి ప్రవర్తనను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని ఆదేశించారు.డ్రగ్స్ సరఫరా ఎక్కువగా జరిగే ప్రాంతాలపై ప్రత్యేక నిఘా పెట్టి తరచూ తనిఖీలు నిర్వహించాలని,మున్సిపల్ అధికారులు కిరాణా దుకాణాలు, పాన్ షాపుల్లో తనిఖీలు చేపట్టాలని, డ్రగ్స్ అధికారులు మెడికల్ షాపులను తనిఖీ చేయాలని సూచించారు. పబ్లిక్ ప్రదేశాల్లో పొగతాగకుండా చర్యలు తీసుకోవాలని, నిబంధనలు ఉల్లంఘించిన వారికి చట్ట ప్రకారం జరిమానా విధించాలని తెలిపారు.అదనపు ఎస్ పి రమేష్ మాట్లాడుతూ..జిల్లాలో డ్రగ్స్ రహిత వాతావరణం కల్పించేందుకు పోలీసు బృందాలతో నిరంతరం తనిఖీలు నిర్వహిస్తున్నామని,ఇప్పటికే జిల్లాలో 29 ఎఫ్ఐఆర్ లు నమోదు చేశామని, నేషనల్ హైవేలపై డ్రగ్స్ అక్రమ రవాణాపై నిఘా పెట్టి పట్టుకున్నామని, టాస్క్‌ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేసి నిరంతరం తనిఖీలు నిర్వహిస్తున్నామని, పాఠశాలలు, కళాశాలల పరిసరాల్లో ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని చెప్పారు.డ్రగ్స్ సరఫరా, వినియోగానికి సంబంధించి ఎవరికైనా సమాచారం ఉంటే పోలీసులకు తెలియజేయాలని , సమాచారం అందించే వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని తెలిపారు.ఈ సందర్భంగా మాదక ద్రవ్యాలను అరికట్టడం పై ప్రతిజ్ఞ చేయించారు.కలెక్టర్ కార్యాలయ ఏఓ మోతిలాల్, రెవెన్యూ,పోలీస్,ఇతర సంబంధిత అధికారులు హాజరయ్యారు.

# ఎన్‌హెచ్‌బీ పథకాలతో రైతులకు అధిక ఆదాయం

**గడ్డిపల్లి,ఆగస్టు 18(ప్రజా జ్యోతి):**

ఎన్‌హెచ్‌బీ పథకాలను సద్వినియోగం చేసుకుని ఉద్యాన రంగంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అవలంబిస్తూ రైతులు అధిక ఆదాయం పొందాలని కేవీకే గడ్డిపల్లి సీనియర్ శాస్త్రవేత్త, హెడ్ డా.డి.నరేష్ సూచించారు. కేవీకే గడ్డిపల్లి ఆధ్వర్యంలో ఎన్‌హెచ్‌బీ,హైదరాబాద్ సహకారంతో ఎన్‌హెచ్‌బీ పథకాలు,బ్యాంకు అనుసంధాని త బ్యాక్‌ఎండెడ్ సబ్సిడీపై మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు.నా బార్డ్ డీడీఎం డి.రవీంద్ర నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని బ్యాంకుల సహకారం తో ఉద్యాన ఆధారిత ప్రాజెక్టులు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.పంటల వైవిధ్యీకరణకు ప్రాధాన్యం ఇచ్చి, మార్కెట్ డిమాండ్‌కు అనుగుణంగా అధిక విలువ కలిగిన ఉద్యాన పంటలు సాగు చేయాలని జిల్లా వ్యవసాయ అధికారి జి.శ్రీధర్‌రెడ్డి అన్నారు.

సబ్సిడీ,అర్హతలు,ప్రాజెక్టు ప్రతిపాదన,బ్యాంకు రుణం పొందే విధానాలను రైతులు పూర్తిగా తెలుసుకుని నిబంధనల ప్రకారం దరఖాస్తు చేసుకోవాలని ఎన్‌హెచ్‌బీ డిప్యూటీ డైరెక్టర్ ఎస్.జోషి భీమా తెలిపారు. ఆధునిక సాంకేతికతతో ఉత్పా దకత,నాణ్యత,ఆదాయం పెంచుకోవచ్చని టెక్నికల్ హార్టికల్చర్ ఆఫీసర్ ఎం.మహేష్ అన్నారు.కేవీకే ఉద్యాన శాస్త్రవేత్త సీహెచ్.నరేష్ మాట్లాడుతూ నర్సరీలు,పండ్ల తోటలు, కూరగాయలు,పూల పంటలు, హరితగృహాలు,కోత అనంతర నిర్వహణ రంగాల్లోని అవకాశాలను రైతులు వినియోగించుకోవాలని సూచించారు.అనంతరం రైతుల సందేహాలను అధికారులు నివృత్తి చేశారు.కార్యక్రమంలో కేవీకే శాస్త్రవేత్తలు ఏ.కిరణ్,డా. పి.అక్షిత్‌సాయి,ఎన్.సుగంధి, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



## నార్కెట్‌పల్లి విద్యుత్ సబ్‌స్టేషన్‌లో చిరుమర్తి లింగయ్య తనిఖీ

**నార్కట్ పల్లి ఆగస్టు 18 ప్రజాజ్యోతి**

నార్కెట్‌పల్లి: పట్టణంలోని విద్యుత్ సబ్‌స్టేషన్‌ను మాజీ ఎమ్మెల్యే, చిరుమర్తి లింగయ్య తనిఖీ చేసి లాగ్‌బుక్‌ను పరిశీలించారు. విద్యుత్ సరఫరా సమయాలు, అంతరాయాల వివరాలు సక్రమంగా నమోదు చేయకపోవడంపై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.కేసీఆర్ ప్రభుత్వంలో రైతులకు అందించిన విద్యుత్ కంటే మెరుగైన విద్యుత్ అందిస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేసిందని ఆరోపించారు. తరచూ మోటార్లు, ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతుండటంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని, కరెంట్ కోతల కారణంగా పంటలు ఎండిపోయి రైతులు అప్పుల పాలవుతున్నారని అన్నారు.రైతులకు 24 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ అందిస్తున్నామని చెబుతున్న కాంగ్రెస్ నాయకులు, వాస్తవంగా ఎక్కడ నిరంతర విద్యుత్ సరఫరా జరుగుతుందో చూపించాలని సవాల్ చేశారు. విద్యుత్ సరఫరాలో సమస్యలను వెంటనే పరిష్కరించి రైతులకు నాణ్యమైన, నిరంతర విద్యుత్ అందించాలని డిమాండ్ చేశారు. రైతు సంక్షేమం, ప్రజా సమస్యల పరిష్కారం కోసం బీఆర్ఎస్ పార్టీ పోరాటం కొనసాగిస్తుందని చిరుమర్తి లింగయ్య పేర్కొన్నారు.



# మహిళా సాధికారతే ధ్యేయం.. ఆర్థిక పురోగతే లక్ష్యం

- మహిళా సంఘాలకు సున్నా వడ్డీ రుణాలు
- గ్రామీణ మహిళల ఆర్థిక స్వావలంబనకు కృషి చేద్దాం
- జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి వై.శేఖర్ రెడ్డి

**హాలియా,ఆగస్టు18(ప్రజా జ్యోతి)**

మండలంలోని కొత్తపల్లి రైతు వేదికలో నాగార్జునసాగర్ నియోజకవర్గ స్థాయి వీఓఏ ల అవగాహన సదస్సు మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని అనుముల, తిరుమలగిరి(సాగర్),పెద్దవూర, నిడమనూరు,త్రిపురారం మండలాలకు చెందిన ఏపీఎంలు,సీసీలు,వీఓఏలు స్త్రీనిధి సిబ్బంది పాల్గొన్నారు. సెర్ప్ ద్వారా అమలవుతున్న వివిధ సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలపై వీఓఏలకు ఈ సందర్భంగా అధికారులు అవగాహన కల్పించి,భవిష్యత్ కార్యాచరణపై దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా డీఆర్‌డీఓ.శేఖర్ రెడ్డి మాట్లాడుతూ స్వయం సహాయక మహిళా సంఘాలను అన్ని రంగాల్లో బలోపేతం చేయడమే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. బ్యాంకు రుణాలు,స్త్రీనిధి రుణాలను అర్హులైన మహిళా సంఘాలకు సకాలంలో అందేలా చూస్తూ,వాటిని తిరిగి చెల్లింపులపై దృష్టి సారించాలని సూచించారు.జీవనోపాధుల మెరుగుదలలో భాగంగా వ్యవసాయ వ్యవసాయేతర ఆధారిత కార్యక్రమాలను విస్తరించాలని,మహిళా సంఘాల ద్వారా పాఠశాలలు,కళాశాల విద్యార్థుల యూనిఫాంల తయారీ పనులను వేగవంతం చేయాలని తెలిపారు.అలాగే ఐఎంఎస్ బిల్డింగ్స్ కింద ప్రతిపాదించిన వీఓ,ఎంఎస్ ఆఫీసులు,అగ్రి గోదాములు,ఎన్‌హెచ్‌సీ కట్టడాల నిర్మాణాలను నిర్ణీత



గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు.విబి గ్రామ్ జి తెలంగాణ జలసిరి కార్యక్రమం ప్రాధాన్యతను వివరిస్తూ, వ్యవసాయానికి నీటి నిల్వలు పెంచేందుకు పంట కుంటల ఏర్పాటుపై రైతులకు అవగాహన కల్పించాలన్నారు.మహిళా సంఘాల సభ్యులలో ఇది మన కార్యక్రమం అనే స్వంత భావనను పెంపొందిస్తూ, సుస్థిరమైన ఆర్థిక పురోగతి దిశగా భాగస్వాములను చేయాలని అధికారులకు, సిబ్బందికి మార్గదర్శనం చేశారు. కార్యక్రమంలో అదనపు డీఆర్‌డీఓ శ్రావణ్‌కుమార్, డీపీఎంలు రామలింగయ్య, ఎస్.శ్రీనివాస్, మోహన్‌రెడ్డి, వీరయ్య,స్త్రీనిధి రీజినల్ మేనేజర్ శ్రీలేఖ వీఓఏలు పాల్గొన్నారు.

# పాపన్న స్ఫూర్తితో బహుజన రాజ్య స్థాపనకు కృషి చేయాలి

- ఘనంగా తొలి బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు
- వచ్చే జయంతి నాటికి సూర్యాపేటలో పాపన్న విగ్రహం ఏర్పాటు చేయాలని సబ్బండ వర్గాల నాయకుల తీర్మానం

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 18(ప్రజాజ్యోతి):**

తొలి బహుజన చక్రవర్తి,వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ స్ఫూర్తితో బహుజన రాజ్య స్థాపనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మాజీ మున్సిపల్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వై.వెంకటేశ్వర్లు, మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ ఉల్లా పిలుపునిచ్చారు.సూర్యాపేట పట్టణంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలను సబ్బండ వర్గాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మూడు శతాబ్దాల క్రితమే భూస్వామ్య, నిజాం, మొఘల్ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ గొప్ప పోరాట యోధుడని కొనియాడారు.వేలాది మందితో సైన్యాన్ని ఏర్పాటు చేసి అనేక కోటలను నిర్మించి, అణచివేతకు వ్యతిరేకంగా పోరాటం సాగించిన పాపన్న బహుజన వర్గాలకు స్ఫూర్తిదాయకుడని అన్నారు.గౌడ కులంలో జన్మించినప్పటికీ పాపన్న తన పోరాటాన్ని ఒక కులానికి పరిమితం చేయకుండా సబ్బండ వర్గాలను ఏకం చేశారని పేర్కొన్నారు.సామాజిక అసమానతలు,ఆధిపత్యం,అణచివేతకు వ్యతిరేకంగా ప్రజల్లో ధైర్యాన్ని నింపిన మహనీయుడని తెలిపారు.

### వచ్చే జయంతి నాటికి విగ్రహం ఏర్పాటు

సూర్యాపేట పౌర సమాజం భాగస్వామ్యంతో,పార్టీలకు అతీతంగా అన్ని కుల,సామాజిక సంఘాలను కలుపుకొని కోర్టు చౌరస్తా వద్ద సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని వచ్చే జయంతి నాటికి ఏర్పాటు చేయాలని సమావేశంలో తీర్మానించారు.ఈ నిర్ణయానికి అన్ని వర్గాల నుంచి సహకారం అందించాలని నాయకులు కోరారు.మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ ఉల్లా మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న వంటి మహనీయుల విగ్రహం ఏర్పాటుకు తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు.పాపన్న జయంతి,వర్ధంతి కార్యక్రమాలను ఘనంగా నిర్వహించేందుకు శాశ్వత ఏర్పాట్లు చేయాల్సిన అవసరం ఉందన్నారు.ప్రభుత్వం అధికారికంగా జయంతి కార్యక్రమాలను నిర్వహిస్తున్నప్పటికీ మరింత ఘనంగా నిర్వహించి పాపన్న చరిత్రను ప్రజలకు తెలియజేయాలని కోరారు.తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, తెలంగాణ ఉద్యమ నాయకుడు కుంట్ల ధర్మార్జున్, ఆర్యవైశ్య రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బండారు రాజా, బైరు వెంకన్న గౌడ్ మాట్లాడుతూ సూర్యాపేటలో పాపన్న విగ్రహం ఏర్పాటుకు సంపూర్ణ సహకారం అందిస్తామని తెలిపారు.బహుజన వర్గాల ఐక్యతతో పాపన్న ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జై గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బొమ్మగాని శ్రీనివాస్ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు బూర బాల సైదులు గౌడ్, ఆకుల లవకుశ, కౌన్సిలర్లు బైరు శైలేందర్ గౌడ్,



అంగిరేకుల నాగార్జున, మాజీ జడ్పీటీసీ జీడి భిక్షం, శనగాని రాంబాబు గౌడ్, కెక్కిరేణి సత్యనారాయణ గౌడ్, గుండగాని నాగభూషణం గౌడ్, మాజీ కౌన్సిలర్లు గునగంటి వంశీధర్ గౌడ్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు చింతలపాటి చిన్న శ్రీరాములు, మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు తలమల్ల హస్సేన్, సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి మందారి డేవిడ్ కుమార్, కాంగ్రెస్ నాయకులు పందిరి మల్లేష్ గౌడ్, కుమ్మరి కుంట్ల లింగయ్య, నిమ్మల లవన్ కుమార్ గౌడ్, బీజేపీ జిల్లా నాయకుడు చల్లమల్ల నరసింహ, సీపీఐ మహిళా సీనియర్ నాయకురాలు, మాజీ కౌన్సిలర్ అనంతుల మల్లీశ్వరి, పాండురంగ చారి, బీఆర్ఎస్ జిల్లా నాయకులు కెక్కిరేణి నాగయ్య గౌడ్, రాపర్తి శ్రీనివాస్ గౌడ్, పల్స వెంకన్న గౌడ్, దేశగాని శ్రీనివాస్ గౌడ్, యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి అనంతుల మధు, భాషిపంగు సునీల్, చౌగాని సంతోష్ గౌడ్, అమరవాది శ్రవణ్, శేషగాని నరేష్ గౌడ్, గుణగంటి సైదులు గౌడ్, గోపా సంఘం జిల్లా అధ్యక్షుడు బూర రాములు గౌడ్, సట్టు నాగయ్య, భయ్యా మల్లికార్జున్ యాదవ్, కోడి లింగయ్య యాదవ్, బైరు విజయకృష్ణ, గిలకత్తుల నాగమణి, మాల మహానాడు సంఘం జిల్లా అధ్యక్షుడు బొల్లెద్దు వినయ్, యరగాని లక్ష్మయ్య గౌడ్, జర్నలిస్ట్ భూపతి రాములు గౌడ్, అమరగాని నాగేందర్ గౌడ్, మహేందర్ గౌడ్, ఉయ్యాల నరసయ్య గౌడ్, గౌడ సంఘం నాయకులు గుణగంటి సైదులు గౌడ్, భూపతి నారాయణ గౌడ్, బాలా గౌడ్, బొమ్మగాని వినయ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ షేక్ సైదులు ఆశయాలు సాధిద్దాం.

## - సైదులు నాలుగో వర్ధంతి సభలో సిపిఎం నాయకులు...

**అనంతగిరి ఆగస్టు 18 (ప్రజా జ్యోతి)**

అనంతగిరి మండలంలో కామ్రేడ్ షేక్ సైదులు అమీనాబాద్ గ్రామం తో పాటు కోదాడ మండలం నల్లగొండ జిల్లా కమ్యూనిస్టు పార్టీ ఉద్యమంలో చాలా చురుకైన పాత్ర నిర్వహించారనీ, పేద ప్రజల పక్షాన నిలబడి వారి హక్కుల కోసం కొట్లాడారని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బుర్రి శ్రీరాములు, ముత్యాలు సిఐటియూ నాయకులు కే వెంకట నారాయణ అన్నారు . అమీనాబాద్ గ్రామంలో మంగళవారం జరిగిన కామ్రేడ్ షేక్ సైదులు వర్ధంతి సభ విజయవంతంగా జరిగింది . సభకు సీపీ ఎం గ్రామ కార్యదర్శి సాధె కోటేశ్వరరావు అధ్యక్షత వహించారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన సిపిఎం పార్టీ కార్యకర్తలు శ్రేయోభిలాషులు అభిమానులు భారీగా తరలివచ్చారు. ఈ సభలో శ్రీరాములు మాట్లాడుతూ మొదటి నుంచి పేద ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేసిన అందరూ ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు . నేడు రాష్ట్రంలో కేంద్రంలో ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా కమ్యూనిస్టు పార్టీ నిరంతరం పోరాటం చేస్తుందని చెప్పారు. ఆనాడు పేద ప్రజల పక్షాన నిలబడి నాలుగు సమస్యల కోసం అనేక పోరాటాలు నిర్వహించి వాటిలో విజయవంతం చేశారని అన్నారు. పార్టీని మండలంలో విస్తరింప చేసేందుకు సైదులు ఎంతో కృషి చేశారని అన్నారు కామ్రేడ్ సైదులు చేసినటువంటి పోరాటాల ఫలితంగా ఎంతో మందికి లాభం జరిగిందని, అలాంటి పోరాటాలు పేద ప్రజల కోసం చేసే ది కేవలం కమ్యూనిస్టు పార్టీలు మాత్రమేనని చెప్పారు. అమీనాబాద్ గ్రామ సర్పంచ్ లలితమ్మ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం సైదులు ఎంతో పరితపించే వారన్నారు. గ్రామంలో అందరినీ పలకరిస్తూ అందరి తలలో నాలుకలా ఉండేవారన్నారు. ఎవరు కష్టాల్లో ఉన్నా వారికి అండగా నిలబడే వారన్నారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు వెంకట నారాయణ మాట్లాడుతూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో జరిగిన పోరాటాలను, కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలను తయారు చేయడంలో కమ్యూనిస్టు పార్టీని విజయవంతంగా నడపడంలో సిపిఎం పార్టీని విస్తరించడంలో కామ్రేడ్ సైదులు కృషి




ఎంతగానో ఉందన్నారు. సైదులు ఇప్పుడు మన మధ్య లేకపోయినా.. ఆయన ఆశయాలు ఆయన చూపిన బాట మనకి మార్గదర్శకమని, ఆ బాటలో మనమంతా పైనుంచి పార్టీ విస్తరణతో పాటు ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండి నడవాలని ఆకాంక్షించారు ఈ సభలో సిఐటియు నాయకులు రాధాకృష్ణ, సత్యం, రైతు సంఘం జిల్లా నాయకులు జుట్టుకొండ వీరయ్య, గోపతి బిక్షమయ్య, గోపాలకృష్ణ, వెంపటి శ్రీను, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యుడు చిన వెంకటేశ్వర్లు, ఉప సర్పంచ్ గోపతి కవిత, వార్డ్ సభ్యుడు లక్ష్మణ్, పార్వతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# బుల్లెట్ ట్రైన్ కోసం ఐదో రోజు రిలే నిరాహార దీక్షలు

## - మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో 16 మంది మహిళల దీక్ష

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 18(ప్రజాజ్యోతి):**



జాతీయ రహదారి-65 వెంట బుల్లెట్ ట్రైన్ మంజూరు చేసి, అలైన్‌మెంట్‌ను మార్చిన విధానాన్ని నిరసిస్తూ సూర్యాపేటలో అఖిలపక్షాల ఆధ్వర్యంలో కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు మంగళవారం ఐదో రోజుకు చేరుకున్నాయి. పట్టణంలోని వాణిజ్య భవన్ సెంటర్‌లో కొనసాగుతున్న దీక్షలో సీపీఐ అనుబంధ భారత జాతీయ మహిళా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షురాలు ఉస్తల సృజన ఆధ్వర్యంలో 16 మంది మహిళలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళా సమాఖ్య నాయకులు మాట్లాడుతూ ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని బుల్లెట్ ట్రైన్ అలైన్‌మెంట్‌ను జాతీయ రహదారి-65 వెంట కొనసాగించాలని డిమాండ్ చేశారు. బుల్లెట్ ట్రైన్ సాధించుకునే వరకు ఉద్యమాన్ని వివిధ రూపాల్లో కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు మహిళలు రిలే నిరాహార దీక్షలో పాల్గొన్నారు. దీక్షలో మల్లేశ్వరి, కోటమ్మ, వెంకమ్మ, జయసుధ, మేరీ, ఉషాలక్ష్మి, సత్తమ్మ, ఆదిలక్ష్మి, నాగమణి, మరియ, లక్ష్మి, స్వరూప, పద్మ, ఫాతిమా బేగం, పార్వతమ్మ తదితరులు పాల్గొన్నారు. ఈ దీక్షలను సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, అనంతుల మల్లేశ్వరి, దంతాల రాంబాబు, ఏడేళ్ల శ్రీకాంత్ ప్రారంభించారు. దీక్షకు కుంట్ల ధర్మార్జున్, రమణాచారి, డేవిడ్ కుమార్, గోపా సంఘం జిల్లా అధ్యక్షుడు బూర రాములు, ఎరగాని లక్ష్మయ్య, కొత్తపల్లి రేణుక, పేర్ల నాగయ్య, తెలంగాణ ఆడబిడ్డల వేదిక రాష్ట్ర అధ్యక్షురాలు వనిత, కునుకుంట్ల సైదులు, టీవీపీఆర్‌పీఎ జిల్లా కార్యదర్శి మన్నె యాదగిరి, సత్యనారాయణ, శేఖర్ తదితరులు సంఘీభావం తెలిపారు. దీక్షలో పాల్గొన్న మహిళలకు పండ్ల రసాలు అందించి దీక్ష విరమింపజేశారు. ఈ కార్యక్రమంలో చల్లమల్ల నర్సింహ, కిరాణా ఫ్యాన్సీ అసోసియేషన్ అధ్యక్షుడు వేంపటి రమేశ్, ప్రధాన కార్యదర్శి పాలవరపు నర్సింహారావు, కిషన్ కర్నాటి, రిలే నిరాహార దీక్షల ఇన్‌చార్జిలు, సీనియర్ జర్నలిస్ట్ భూపతి రాములు, సట్టు నాగయ్య, సీపీఐ నాయకులు బూర వెంకటేశ్వర్లు, బయ్య మల్లికార్జున్, నవిలే ఉపేందర్, బొమ్మగాని వినయ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### బుల్లెట్ ట్రైన్ వచ్చే వరకు ఉద్యమం ఆగదు

కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన బుల్లెట్ ట్రైన్ అలైన్‌మెంట్‌ను




మార్చడాన్ని వ్యతిరేకిస్తూ కొనసాగుతున్న ఉద్యమం మరింత ఉధృతం చేస్తామని మాజీ గ్రంథాలయ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మంగళవారం వాణిజ్య భవన్ సెంటర్‌లో కొనసాగుతున్న బుల్లెట్ ట్రైన్ సాధన సమితి అఖిలపక్ష రిలే నిరాహార దీక్షకు బీఆర్‌ఎస్ తరఫున ఆయన సంఘీభావం తెలిపారు. జాతీయ రహదారి-65 వెంట బుల్లెట్ ట్రైన్ కొనసాగితే సూర్యాపేటతో పాటు హైవేపై ఉన్న పట్టణాలు, గ్రామాలు వ్యాపార, వాణిజ్య రంగాల్లో మరింత అభివృద్ధి చెందే అవకాశం ఉందన్నారు. ప్రజలకు ప్రయోజనం చేకూర్చే ఇలాంటి ప్రాజెక్టును సాధించుకునేందుకు జరుగుతున్న ఉద్యమానికి బీఆర్‌ఎస్ సంపూర్ణ మద్దతు ఇస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అంగిరేకుల నాగార్జున, బండారు రాజా, జీడి బిక్షం, బొమ్మగాని శ్రీనివాస్, గండూరి కృపాకర్, రేణుబాబు, సయ్యద్, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ ఆయిల్ అమ్ముతున్న ఆటోమొబైల్ షాప్ యజమానులు అరెస్ట్

**హుజూర్ నగర్ ఆగస్టు 18 (ప్రజా జ్యోతి)**

నకిలీ ఆయిల్ దందాకు పాల్పడుతున్న ఇద్దరు వ్యక్తులను సిసిఎస్ పోలీసులు అరెస్టు చేసిన ఘటన పట్టణంలో చోటు చేసుకుంది. మంగళవారం హుజూర్ నగర్ పట్టణంలో నకిలీ హింద్ స్తాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ ( హెచ్పీసీఎల్) కంపెనీ పేరుతో నకిలీ ఆయిల్ డబ్బాలను విక్రయిస్తున్నారనే సమాచారం మేరకు సూర్యాపేట సిసిఎస్ పోలీసులు, కంపెనీ ప్రతినిధులు సంయుక్తంగా ఆటోమొబైల్ షాపుపై దాడి చేసి షాప్ యజమానిని పట్టుకున్నారు. వివరాల ప్రకారం హుజూర్ నగర్ పట్టణంలోని ఇందిరా సెంటర్ కోదాడ రోడ్ లోని ఉన్న సత్య సాయి ఆటో మొబైల్స్, లక్ష్మి నర్సింహా ఆటోమొబైల్ షాపులలో తనిఖీలు చేపట్టగా, అక్కడ నకిలీ హెచ్పిసిఎల్ హైడ్రాలిక్ ఆయిల్ టిన్ను విక్రయిస్తున్నట్లు నిర్ధారణ అయింది. హైడ్రాలిక్ ఆయిల్ ను పట్టణంలో గల రెండు షాపుల నుంచి మొత్తం 20 లీటర్ల డబ్బాలు 28,ఎక్కువ మొత్తంలో నకిలీ హైడ్రాలిక్ ఆయిల్ టిన్నను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. కాగా హింద్ స్తాన్ కంపెనీ ప్రతినిధి ఇచ్చిన ఫిర్యాదు మేరకు జిల్లా ఎస్పీ నరసింహ ఆదేశాల మేరకు సిసిఎస్ పోలీసులు దాడి నిర్వహించి స్వాధీనం చేసుకున్న నకిలీ ఆయిల్ టిన్నులను సీజ్ చేసిన టిన్నులను హుజూర్ నగర్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. కాగా షాప్ యజమానులను సిసిఎస్ పోలీసులు సూర్యాపేటకు తీసుకువెళ్లారు.



## ఎఫ్.ఎల్.ఎన్ నైపుణ్య పాఠశాలల్లో విద్యార్థులకు CRP ల స్పాట్ అసెస్‌మెంట్ నిర్వహణ

**మునుగోడు, ఆగస్టు 18, (ప్రజా జ్యోతి)**

విద్యాశాఖ ఆదేశాల మేరకు మునుగోడు మండల కేంద్రంలోని కొంపల్లి కాంప్లెక్స్ లోని ఎఫ్.ఎల్.ఎన్ నైపుణ్య పాఠశాలలు ప్రాథమిక పాఠశాల కొంపల్లి మరియు ప్రాథమిక పాఠశాల చొల్లేడులో 2వ తరగతి విద్యార్థులకు స్కూలు ఎడ్యుకేషన్ ఆప్ ద్వారా స్పాట్ అసెస్‌మెంట్ ను సి.హెచ్.నాగరాజు, క్లస్టర్ రిసోర్స్ పర్సన్ నిర్వహించారు. విద్యార్థుల ప్రాథమిక అక్షరాస్యత, పఠనం, రచన, గణిత నైపుణ్యాలను యాప్‌లో నేరుగా నమోదు చేస్తూ వారి అభ్యాస స్థాయిని తక్షణమే అంచనా వేస్తున్నారు. ప్రతి విద్యార్థి సామర్థ్యానికి అనుగుణంగా తదుపరి బోధన ప్రణాళిక రూపొందించేందుకు ఈ మూల్యాంకనం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఎఫ్.ఎల్.ఎన్ లక్ష్యాల సాధనలో భాగంగా ప్రతి విద్యార్థి నేర్చుకునే ఫలితాలను మెరుగుపరచడమే ఈ స్పాట్ అసెస్‌మెంట్ ప్రధాన ఉద్దేశ్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి, చొల్లేడు ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు గడ్డం.వెంకటయ్య, ఈసారపు. యాదయ్య తదితరులు పాల్గొన్నారు.



# కమ్యూనిటీ సీసీ కెమెరాల ధ్వంసం.. కౌన్సిలర్ సహా ఆరుగురు అరెస్ట్

### - ప్రజా భద్రతకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవు

### - రూరల్ సీఐ రాజశేఖర్

**చివ్వెంల ఆగస్టు 18(ప్రజాజ్యోతి):**

ప్రజా భద్రత కోసం ఏర్పాటు చేసిన కమ్యూనిటీ సీసీ కెమెరాలను ధ్వంసం చేయడంతో పాటు పోలీసుల విధులకు ఆటంకం కలిగించిన ఘటనలో సూర్యాపేట మున్సిపాలిటీ 3వ వార్డు కౌన్సిలర్ పడిదల సైదులు సహా ఆరుగురిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు సూర్యాపేట రూరల్ సీఐ రాజశేఖర్ తెలిపారు.మంగళవారం సూర్యాపేట రూరల్ సర్కిల్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సీఐ కేసు వివరాలను వెల్లడించారు.సోమవారం రాత్రి చివ్వెంల మండల పరిధిలోని బీబీగూడెం గ్రామంలో ప్రజా భద్రత కోసం ఏర్పాటు చేసిన కమ్యూనిటీ సీసీ కెమెరాలను కొందరు వ్యక్తులు ధ్వంసం చేస్తున్నారంటూ డయల్ 112కు సమాచారం అందిందన్నారు.సమాచారం అందుకున్న చివ్వెంల పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టినట్లు తెలిపారు.విచారణలో సీసీ కెమెరాల ధ్వంసానికి స్థానిక కౌన్సిలర్ పడిదల సైదులు,ఆయనతో ఉన్న సహచరులు పాల్పడినట్లు గుర్తించామని సీఐ తెలిపారు.పోలీసులు సంఘటనా స్థలంలో విచారణ చేపడుతున్న సమయంలో కౌన్సిలర్‌తో పాటు ఆయన వెంట ఉన్న వ్యక్తులు పోలీసుల విధులకు ఆటంకం కలిగించారని పేర్కొన్నారు.ఈ ఘటనపై చివ్వెంల పోలీస్ స్టేషన్‌లో క్రిమినల్ కేసు నమోదు చేసి



దర్యాప్తు చేపట్టినట్లు వెల్లడించారు.ఈ కేసులో 3వ వార్డు కౌన్సిలర్ పడిదల సైదులు, పడిదల దుర్గాప్రసాద్, పడిదల కిరణ్, మత్స రాంబాబు, గోల్కొండ మురళి, పడిదల సతీష్‌లను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ రాజశేఖర్ తెలిపారు.ప్రజా భద్రత కోసం ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు, ఇతర రక్షణ వ్యవస్థలు, సామగ్రిని ధ్వంసం చేయడం లేదా నష్టం కలిగించడం వంటి చర్యలకు పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ హెచ్చరించారు.ప్రజల భద్రత కోసం నిరంతరం విధులు నిర్వహిస్తున్న పోలీసుల పట్ల అనుచితంగా ప్రవర్తించడం,విధులకు ఆటంకం కలిగించడం సహించబోమని స్పష్టం చేశారు.ఇలాంటి చర్యలకు పాల్పడే వారిపై చట్టప్రకారం చర్యలు తప్పవని హెచ్చరించారు.విలేకరుల సమావేశంలో చివ్వెంల ఎస్ఐ మహేష్, ఎస్ఐ-2 వెంకన్న, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళలను ఆర్థికంగా శక్తివంతులను చేసేందుకు అనేక పథకాలుసిద్ధం

### - ప్రతి నియోజకవర్గానికి మహిళా సమాఖ్యలకు పెట్రోల్ బంక్ లు, గోదాం లు, బస్సులు

### - నల్గొండ నియోజకవర్గానికి మూడు రైస్ మిల్లులు

### - జిల్లాకు అల్వాల్, చండూర్ లలో సోలార్ ప్రాజెక్టులు మంజూరు

### - డి.ఆర్.డి.ఏ. పి డి శేఖర్ రెడ్డి వెల్లడి

**మిర్యాలగూడ,ఆగస్టు 18,(ప్రజాజ్యోతి):**

మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు అనేక పథకాలతో ప్రభుత్వం ముందుకు వెళ్తుందని దానిలో భాగంగా నల్గొండ జిల్లాలోని ప్రతి నియోజకవర్గానికి ఇందిరా మహిళా శక్తి ద్వారా మహిళ సమాఖ్యలకు పెట్రోల్ బంకులు నడిపేందుకు అవకాశం ఇవ్వనున్నా మని డిఆర్డిఏ పిడి శేఖర్ రెడ్డి తెలిపారు. మంగళవారం మిర్యాలగూడ లో విలేకరుల సమావేశంలో శేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఇటీవల మంత్రి వెంకట్ రెడ్డి చేతుల మీదుగా ఇందిరా మహిళా శక్తి, జిల్లా మహిళా సమైక్య ద్వారా ఏర్పాటుచేసిన పెట్రోల్ బంకును ప్రారంభించారని, మంచిగా నడుస్తుందని త్వరలోనే షాపింగ్ కాంప్లెక్స్ ఏర్పాటు చేసి అభివృద్ధిచేయనున్నట్లు తెలిపారు. పెట్రోల్ బంకులు హెచ్పిసిఎల్, బిపిఎల్, ఐ ఓ సి ఎల్, కంపెనీలలో ప్రభుత్వ నిబంధనల అను సారంగా ముందుకు వచ్చిన వారికి బంకులు ఇవ్వనున్నామని తెలిపారు. మహిళా సమైక్య సభ్యులు రెండు షిఫ్ట్ ల ద్వారా బంకుల లో పనిచేయాల్సి ఉంటుందన్నారు. పెట్రోల్ బంకులు దేవరకొండ,చండూర్ నకిరేకల్,మిర్యాలగూడ మండలం తడకమళ్ళ అనుముల లో ఏర్పాటు చేయనున్నామన్నారు. రెవెన్యూ శాఖ ప్రభుత్వ స్థలం కేటాయించిన తదుపరి బంకుల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. తడకమళ్ళ లో బంకు ఏర్పాటు స్థల పరిశీలన మంగళవారం చేయడం జరిగిందన్నారు.నల్గొండ నియోజకవర్గ పరిధిలో ని నల్గొండ, కన్నెకల్, తిప్పర్తి మండలాల్లో మహిళా సమైక్యలకు రైస్ మిల్లులు మంజూరు చేయడం జరిగిందన్నారు. ప్రతి మండల సమైక్యకు ఒక ఆర్టీసీ బస్సు నడిపేందుకు ఇవ్వగా జిల్లాలో 30 బస్సులు మండల సమైక్యల ద్వారానడుస్తున్నాయని ఇప్పటివరకు 70 వేల రూపాయలు ఆదాయం సమైక్యలకువచ్చిందన్నారు. నల్గొండ జిల్లాకు రెండు సోలార్ ప్రాజెక్టులు మంజూర య్యాయని ఆ ప్రాజెక్ట లు సైతం మండల మహిళా సమైక్యలకు ద్వారానడపనున్నామని తెలిపారు. జిల్లాలోని తిరుమలగిరి సాగర్ మండలంలోని అల్వాల్, చండూరు మండల కేంద్రంలో సోలార్ ప్రాజెక్టులను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ధాన్యం నిలువ చేసేందుకు మహిళా సమైక్యలకు గోదాములను నిర్మించి ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. మహిళా సమైక్య సంఘాల సభ్యులు ఋణం,భీమా పాలసీ సౌకర్యం కల్పించడం జరిగిందని, ప్రమాదవశాత్తు ఎవరైనా మరణించిన ట్లయితే రెండు లక్షలు, ప్రమాద బీమా, పాలసీ లో సభ్యులు ఎవరైనా యాక్సిడెంట్ లో మరణించినట్లయితే 10 లక్షల రూపాయలు భీమా నగదును



కుటుంబానికి చెల్లిస్తారని తెలిపారు. జిల్లాలో తొలిగా మహిళా సమైక్య సంఘం సభ్యులకు చిట్యాల మండల కేంద్రంలో హెల్త్ స్కీమునుప్రారంభించామని సంఘంలోని మహిళలందరికీ హెల్త్ చెకప్ పరీక్షలు చేయించడం జరుగుతుందన్నారు.2025 నవంబర్ నాటికి జిల్లాలో 66 కోట్లు వడ్డీ నగదు జమ అయిందని తెలిపారు. జిల్లా మహిళా సమైక్య ద్వారా జిల్లాలో కొత్తగా 900 సంఘాలు ఏర్పాటు చేయవలసి ఉందని, 18 నుంచి 60సంవత్సరాల మహిళలు సంఘంలో సభ్యులుగాఉంటారన్నారు. ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకుంటున్న లబ్ధిదారులకు టాయిలెట్ నిర్మాణం కొరకు 12,000 రూపాయలు అందజేస్తున్నామని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా వన మహోత్సవ కార్యక్రమం ద్వారా 57 లక్షల మొక్కలను నాటేందుకు లక్ష్యం కాగా ఇప్పటికే వర్షాలు పడుతున్న మండలాల్లో మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. మహిళా సమైక్య సంఘం సభ్యులందరికీ వాట్సాప్ గ్రూప్ ద్వారా ప్రభుత్వంకుసంబంధించిన ప్రతి సమాచారం అందించడం జరుగుతుందన్నారు. మహిళా సంఘ సభ్యులు "యాప్" ద్వారా 48 గంటలలో లోన్ సౌకర్యం పొందే విధంగా వారికి అవగాహన సదస్సులు నిర్వహించి తెలియ జేస్తున్నామనితెలిపారు. ఈ సమావేశంలో ఎంపీడీవో శేషగిరి శర్మ, డివిజనల్ పంచాయతీ అధికారి రాఘవరావు, ఎంపీఓ రమేష్, ఏపీఎం దిలీప్, ఏపీవో సూర్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# పి ఆర్ టి యు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా తంగెళ్ల జితేందర్ రెడ్డి,తీగల నరేష్ ఎన్నిక


తంగెళ్ల జితేందర్ రెడ్డి


తీగల నరేష్

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 18(ప్రజాజ్యోతి):** పి ఆర్ టి యు-టీఎస్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులుగా తంగెళ్ల జితేందర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శిగా తీగల నరేష్ మరోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.సోమవారం రాత్రి సూర్యాపేటలోని ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన జిల్లా కౌన్సిల్ సమావేశంలో 23 మండలాల కార్యవర్గ సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానం చేయడంతో వీరి ఎన్నికను ఎన్నికల అధికారి కట్ట శేఖర్‌రావు ప్రకటించారు.అనంతరం నూతనంగా ఎన్నికైన బాధ్యులతో పదవీ ప్రమాణ స్వీకారం చేయించారు.ఈ సమావేశానికి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి,రాష్ట్ర సంఘ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు పులగం దామోదర్ రెడ్డి,సుంకరి భిక్షం గౌడ్,పెన్షనర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు పేరి వెంకట్ రెడ్డితో పాటు రాష్ట్ర,జిల్లా,మండల నాయకులు హాజరై జితేందర్ రెడ్డి,నరేష్‌ల ఏకగ్రీవ ఎన్నికపై హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు.రాబోయే కాలంలో జిల్లాలోని ఉపాధ్యాయులకు మరింత సేవలందిస్తూ పిఆర్టియు సంఘాన్ని జిల్లాలో అగ్రభాగంలో కొనసాగించేందుకు కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఏకగ్రీవంగా ఎన్నికైన తంగెళ్ల జితేందర్ రెడ్డి,తీగల నరేష్ మాట్లాడుతూ తమపై నమ్మకం ఉంచి మరోసారి ఏకగ్రీవంగా ఎన్నుకున్న కౌన్సిల్ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.తమపై బాధ్యత మరింత పెరిగిందని,ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ మరింత ఉత్సాహంతో సేవలందిస్తామని హామీ ఇచ్చారు.అనంతరం వివిధ మండలాల నాయకులు,కార్యవర్గ సభ్యులు నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులను శాలువాలు,పుష్పగుచ్ఛాలతో ఘనంగా సత్కరించారు.

# బహుజనుల ఆత్మగౌరవం సమానత్వం కోసం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చేసిన పోరాటం స్ఫూర్తిదాయకం

**- ఎమ్మెల్యే బి ఎల్ ఆర్**

**మిర్యాలగూడ, ఆగస్టు 18,( ప్రజాజ్యోతి ):** బహుజనుల ఆత్మగౌరవం, సమానత్వం కోసం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చేసిన పోరాటం స్ఫూర్తిదాయకమని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్)అన్నారు.సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి సందర్భంగామంగళవారం మిర్యాలగూడ పట్టణంలోని గౌడ సంఘం భవనంలో గౌడ సంఘం సభ్యులతో కలిసి పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ బడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం పోరాడిన గొప్ప వీరుడు అని కొనియాడారు. సమాజంలో అణగారిన వర్గాలకు ఆత్మగౌరవం, సమానత్వం కోసం ఆయన చేసిన పోరాటం చిరస్మరణీయమన్నారు. పాపన్న గౌడ్ఆశయాలు, స్ఫూర్తిని నేటి యువత ఆదర్శంగా తీసుకుని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని ఎమ్మెల్యే పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో గౌడ సంక్షేమ సంఘం మిర్యాలగూడ డివిజన్ అధ్యక్షుడు గుండు శ్రీరాములు గౌడ్, ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల రాములు గౌడ్, నియోజకవర్గ అధ్యక్షుడు పెద్ది శ్రీనివాస్ గౌడ్, ప్రధాన కార్యదర్శి చౌగాని వెంకన్న గౌడ్, చీఫ్ అడ్వైజర్ గుండు నరేందర్ గౌడ్, దామరచర్ల మాజీ సర్పంచ్ బంటు కిరణ్, గాదగోని మహేష్ గౌడ్, కాంగ్రెస్ జిల్లా నాయకుడు చిలుకూరి బాలు, గౌడ సంఘం నాయకులు, సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# సర్దార్ సర్వాయి పాపన్న పోరాట స్ఫూర్తిని నేటి తరం ఆదర్శంగా తీసుకోవాలి

**- సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 18(ప్రజాజ్యోతి):** సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పోరాటపటిమ,ధైర్యసాహసాలను నేటి తరం ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు.మంగళవారం సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా కలెక్టర్ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి జ్యోతి ప్రజ్వలన చేసి,పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ సర్వాయి పాపన్న గౌడ్ ఆనాటి మొఘల్ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా పోరాడటంతో పాటు అట్టడుగు,బలహీన వర్గాల ప్రజల కోసం న్యాయం,సంక్షేమం కోసం కృషి చేశారని తెలిపారు.ప్రజల్లో పోరాట స్ఫూర్తిని నింపి,సామాజిక మార్పుకు బాటలు వేసిన సర్వాయి పాపన్న ఆశయాలను ప్రతి ఒక్కరూ ముందుకు తీసుకెళ్లాలని సూచించారు.సమాజంలో మార్పు తీసుకురావడానికి విద్య ఎంతో కీలకమని,చదువు ద్వారానే భవిష్యత్ తరాలకు బలమైన జీవితాన్ని అందించగలమని అన్నారు.ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై దృష్టి సారించి సమాజంలో వెలుగులు నింపేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని కలెక్టర్ కోరారు.జిల్లాలో అభివృద్ధి పనులతో పాటు విద్య,వైద్య రంగాలపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు.సర్వాయి పాపన్న గౌడ్ చేసిన మంచి పనులు,ఆయన పోరాట స్ఫూర్తిని పిల్లలకు తెలియజేసి వారిలో సామాజిక బాధ్యత,సేవాభావాన్ని పెంపొందించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి. హరిసింగ్,డీఆర్వో ప్రేమ్ రాజ్, డీఎంహెచ్‌వో వెంకటరమణ,ఎస్సీ సంక్షేమ అధికారి లత, టీఎన్జీవో జిల్లా సెక్రటరీ దున్న శ్యామ్, బీసీ సంఘం నాయకులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మార్పీఎస్ పోచంపల్లి పట్టణ కమిటీ ఏకగ్రీవ ఎన్నిక



**భూదాన్ పోచంపల్లి, ఆగస్టు 18 (ప్రజాజ్యోతి):** ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు, యాదాద్రి భువనగిరి జిల్లా ఇన్‌చార్జి బిర్రు మహేందర్ మాదిగ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ పోచంపల్లి పట్టణ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పోతగల్ల శ్రీనివాస్ మాదిగ, ఉపాధ్యక్షులుగా కుక్క బిక్షపతి, పెద్దల శ్యాంబాబు, ప్రధాన కార్యదర్శిగా పోతగల్ల నర్సింహా, సహాయ కార్యదర్శిగా నల్ల నర్సింహాను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇటుకల దేవేందర్ మాదిగ, కౌన్సిలర్ పెద్దల చక్రపాణి, కరగల్ల కుమార్, కొమ్ము లక్ష్మణ్, చెర్కు వెంకటేష్, కుక్క దానయ్య, పెద్దల శ్రీను, నల్ల చిన్న మల్లయ్య, గుర్రు దానయ్య, కుక్క కుమార్, ఎడ్ల లింగస్వామి తదితరులు పాల్గొని నూతన కమిటీకి అభినందనలు తెలిపారు.